10-02-2025
సోమవారం
మల్కాజిగిరి
jayabherinews
JAYABHERIDAILY.COM
ప్రభాత
# జయభేరి
తెలుగు దినపత్రిక
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
సంపుటి : 02 | సంచిక : 147 | పేజీలు : 8 | వెల : 4
ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి
JB జయభేరి

## నేడు ఫ్రాన్స్ కు ప్రధాని మోదీ..

■ AI శిఖరాగ్ర సమావేశానికి హాజరు



ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రెండు రోజులపాటు ఫ్రాన్స్ లో పర్యటించనున్నారు. ఫిబ్రవరి 10 నుండి 12 వరకు ఫ్రాన్స్ పర్యటనకు వెళ్తున్నారు. ఈ పర్యటన ముఖ్య ఉద్దేశ్యం ఫ్రాన్స్ నిర్వహించే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (AI) శిఖరాగ్ర సమావేశానికి హాజరు కావడం. ఫ్రెంచ్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ ఆహ్వానం మేరకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ శిఖరాగ్ర సమావేశానికి హాజరు కానున్నారు. ఆయన ఈ సమావేశానికి సహఅధ్యక్షత వహించనున్నారు.పర్యటనలో మొదటి రోజు, అంటే ఫిబ్రవరి 10వ తేదీ సాయంత్రం, ప్రధాన మంత్రి మోదీ ఈ శిఖరాగ్ర సమావేశంలో పాల్గొనే ప్రభుత్వాధినేతలు/దేశాధినేతలు, ఇతర ప్రముఖ నాయకులకు ఫ్రెంచ్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ ఇచ్చే విందులో పాల్గొంటారు. ఈ విందు లక్ష్యం దేశాల అధినేతల మధ్య ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేయడంతోపాటు వివిధ ప్రపంచ అంశాలపై చర్చించడం. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఫిబ్రవరి 10వ తేదీ సాయంత్రం పారిస్ చేరుకుంటారని విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిశ్రా తెలిపారు. ఆ సాయంత్రం ఒక ప్రత్యేక విందు ఏర్పాటు చేస్తున్నారు. ఈ విందు ప్రసిద్ధ ఎలిసీ ప్యాలెస్‌లో జరుగుతుంది. ఇక్కడ టెక్ రంగానికి చెందిన అనేక మంది చీఫ్ ఎగ్జిక్యూటివ్ అధికారులు (CEOలు) కూడా హాజరవుతారు.ఇది మూడవ ఉన్నత స్థాయి AI శిఖరాగ్ర సమావేశం అని విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ అన్నారు. గతంలో, 2023లో UKలో 2024లో దక్షిణ కొరియాలో ఇలాంటి సమావేశాలు నిర్వహించారు. ఈ శిఖరాగ్ర సమావేశం ద్వారా, సాంకేతిక రంగంలో భారతదేశం, ఫ్రాన్స్ మధ్య సహకారం మరింత బలోపేతం అవుతుంది.



# రైతు భరోసా..

## నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో

**రైతు భరోసాపై మరో బిగ్ అప్డేట్ వచ్చింది. రేపు లేదా ఎల్లుండి రెండు ఎకరాల భూమి ఉన్న రైతులకు రైతు భరోసా డబ్బులు ఖాతాల్లో వేయనున్నారు. గతంలో మాదిరిగా ఎకరాల చొప్పున విడతల వారీగా రైతు భరోసా నిధులు జమచేయనున్నారు.**

తెలంగాణ రైతుల అకౌంట్లలో రైతు భరోసా డబ్బులు జమ అవుతున్నాయి. పెట్టుబడిసాయం కింద రైతుల ఖాతాల్లో ఏడాదికి రూ.12 వేలు రెండు విడతల్లో జమచేస్తున్నారు. ఇప్పటి వరకూ ఎకరా భూమి ఉన్న రైతులకు తొలి విడత రైతు భరోసా నిధులను జమచేశారు. తాజాగా రెండు ఎకరాల భూమి ఉన్న రైతులకు రేపు లేదా ఎల్లుండి రైతు భరోసా నిధులు జమచేయనున్నారు. ఇప్పటికే ఎకరా వరకు భూమి ఉన్న రైతులకు రూ.6 వేల చొప్పున డబ్బులు వేశారు. గతంలో లాగా ఎకరా, రెండు ఎకరాలు, మూడు ఎకరాల చొప్పున విడతల వారీగా రైతు భరోసా సాయం అందించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఎకరం వరకు భూమి ఉన్న రైతుల బ్యాంకు ఖాతాల్లో రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా డబ్బులు వేసింది. రైతుభరోసా ప్రారంభించినప్పటి నుంచి ఇప్పటి వరకు 32 జిల్లాల్లోని 21.45 లక్షల మంది రైతుల బ్యాంకు ఖాతాలలో రూ.1,126.54 కోట్ల నిధులు జమ చేసినట్టు వ్యవసాయ శాఖ ప్రకటించింది. అత్యధికంగా నల్గొండ జిల్లాలోని 1.55 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.88.48 కోట్ల నిధులు వేశారు.

ఫిబ్రవరి తొలివారంలో ప్రతి గ్రామానికి షెడ్యూల్ వేసి, వచ్చేనెల 31 వరకు అన్ని గ్రామాల్లోనూ ఇటీవల ప్రారంభించిన నాలుగు సంక్షేమ పథకాలు పూర్తి చేయాలని

...మిగతాది 2 లో

# మావోయిస్టుల ఏరివేత..

### ఛత్తీస్‌గఢ్ ఎన్‌కౌంటర్‌లో 12 మంది మావోయిస్టులు హతం



2 లో

మావోయిస్ట్ ఏరివేత ఆపరేషన్‌లో భాగంగా భద్రతా సిబ్బంది గాలింపు చర్యలు చేపట్టిన నేపథ్యంలో ఇంద్రావతి నేషనల్ పార్క్ ప్రాంతంలోని అడవుల్లో ఈ ఎన్‌కౌంటర్ జరిగింది. ప్రాథమిక సమాచారం ప్రకారం ఈ ఘటనలో 12మంది మావోయిస్టులు మరణించినట్టు అధికారులు వెల్లడించారు. అయితే, ఈ ఘటనలో ఇద్దరు భద్రతా సిబ్బంది మరణించగా, మరో ఇద్దరు గాయపడినట్టు అధికారులు వివరించారు. గాయపడిన వారి ప్రాణాలకు ప్రమాదం లేదని వివరించారు. మరణించిన మావోయిస్టుల గుర్తింపు కోసం చర్యలు చేపట్టినట్టు అధికారులు వెల్లడించారు. ఘటనాస్థలం నుంచి ఆయుధాలు, పేలుడు పదార్థాలని స్వాధీనం చేసుకున్నట్టు వివరించారు.



2 లో

## తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం

# ఒక ఉదాహరణ

**భారత రాజ్యాంగం ప్రసాదించిన హక్కులను, గ్యారంటీలను రక్షించుకునేందుకు దక్షిణాది రాష్ట్రాలు ఏకం కావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు. ఫెడరల్ స్ఫూర్తికి విఘాతం కలిగించే 'ఒకే వ్యక్తి.. ఒకే పార్టీ..' తరహా విధానాలను ఉమ్మడిగా వ్యతిరేకించాల్సిన అవసరం ఉందన్నారు.**

ప్రఖ్యాత మలయాళీ దినపత్రిక మాతృభూమి వారు తిరువనంతపురంలో ఏర్పాటు చేసిన "మాతృభూమి ఇంటర్నేషనల్ ఫెస్టివల్ ఆఫ్ లెటర్స్" సదస్సు (MBIFL2025)లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొని, ప్రసంగించారు. అలాగే, మాతృభూమి ఎడిటర్ మనోజ్ కె.దాస్, కొందరు సభికులు ముఖాముఖి అడిగిన ప్రశ్నలకూ ముఖ్యమంత్రి సమాధానాలిచ్చారు.

"దశాబ్దాలపాటు కుటుంబ నియంత్రణ విధానాలు పాటించి, మెరుగైన సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసే స్థితిలో దక్షిణాది రాష్ట్రాలు ఉన్నాయి. అలాంటిది ఇప్పుడు జనాభా ప్రాతిపదికన పార్లమెంట్ నియోజకవర్గాల పునర్విభజన చేపట్టి దక్షిణాదిని శిక్షిస్తున్నారా? ప్రపంచంలోనే అత్యుత్తమంగా రాష్ట్రాన్ని నిలబెట్టేలా తెలంగాణ రైజింగ్

...మిగతాది 2 లో

## మణిపూర్ సీఎం బీరెన్ సింగ్ రాజీనామా



**జయభేరి, మణిపూర్ :**

మణిపూర్ ముఖ్యమంత్రి బీరెన్ సింగ్ ఆదివారం తన పదవికి రాజీనామా చేశారు. సీఎం రాజీనామా మణిపూర్ రాజకీయాల్లో గందరగోళం సృష్టించింది. రాష్ట్రంలో తర్వాత ఏం జరుగుతుందోనని అందరికీ ఆసక్తి నెలకొంది. ఈశాన్య రాష్ట్రమైన మణిపూర్‌లో పెద్ద రాజకీయ దుమారం రేగింది. మణిపూర్ ముఖ్యమంత్రి బీరెన్ సింగ్ ఆదివారం తన పదవికి రాజీనామా చేశారు. ఇంఫాల్‌లోని రాజ్ భవన్‌లో గవర్నర్ అజయ్ కుమార్ భల్లాకు సీఎం బీరెన్ సింగ్ తన రాజీనామాను సమర్పించారు. రాష్ట్రంలో రెండు తెగల మధ్య హింస తర్వాత మణిపూర్ ముఖ్యమంత్రి ఈ నిర్ణయం తీసుకున్నారు.

ఎందుకంటే చాలా రోజులుగా మెయితీ, కుకీ అనే తెగల మధ్య వైరంతో మణిపూర్ అట్టుడుకిపోతుంది. ఈ హింస దేశవ్యాప్తంగా విమర్శలకు గురైంది. మణిపూర్ ముఖ్యమంత్రి బీరెన్ సింగ్ ఈరోజు దిల్లీలో కేంద్ర హోంమంత్రి అమిత్ షాను కలిశారు. ఆ తర్వాత సీఎం పదవికి రాజీనామా చేశారు. దీనిపై పెద్ద ఎత్తున చర్చ నడుస్తోంది.

...మిగతాది 2 లో

## కులగణను చట్టబద్ధతకే ప్రాధాన్యం

...మిగతాది 2 లో

## చైనా ఛాంగే మిషన్



**జయభేరి, న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9:**

చంద్రునిపై అన్వేషణకు సంబంధించి చైనా మరింత ముందుకు దూసుకెళుతోంది. ముఖ్యంగా చంద్రుడి దక్షిణ ధ్రువంపై నీటి నిల్వల కోసం స్మార్ట్ రోబోటిక్ 'ఫ్లయర్ డిటెక్టర్'ను పంపేందుకు ఏర్పాట్లు పూర్తి చేస్తోంది. ఈ విషయాన్ని సౌత్ చైనా మార్నింగ్

...మిగతాది 2 లో

## పల్నాడులో మాజీ మంత్రుల

# మాటల యుద్ధం





■ ఎక్కడ దాక్కున్నా లాక్కొస్తానంటూ స్ట్రాంగ్ వార్నింగ్

■ 2019 ఘటనపై ఎస్సీ, ఎస్టీ కేసు

**జయభేరి, పల్నాడు :**

పల్నాడు జిల్లాలో ఇద్దరు మాజీ మంత్రుల మధ్య మాటల యుద్ధం మొదలైంది. తనపై అక్రమంగా ఎస్సీ, ఎస్టీ కేసు పెట్టారని మాజీ మంత్రి విడదల రజిని... టీడీపీ ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావుపై ఫైర్ అయ్యారు. తాము అధికారంలోకి వచ్చాక పుల్లరావు అక్కడ దాక్కొన్నా లాక్కొస్తామని వార్నింగ్ ఇచ్చారు. పల్నాడు జిల్లాలో రాజకీయం హీటెక్కింది.


...మిగతాది 2 లో

jayabheridaily.com

ప్రభాత జయభేరి

# కులగణనను చట్టబద్ధతకే ప్రాధాన్యం

**మంత్రివర్గ కేటాయింపుపై ఏకాభిప్రాయం కుదరనందున ఇప్పుడప్పుడే కొత్త అమాత్యులకు చోటు లేదని కాంగ్రెస్ పెద్దలు చెప్పినట్లు సీఎం రేవంత్‌రెడ్డి తేల్చిచెప్పారు. ఎప్పుడనేది కూడా ఇప్పుడే చెప్పలేమన్నారన్నారు. మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడిన రేవంత్... పలు అంశాలపై చర్చించారు.**



జయభేరి, హైదరాబాద్, ఫిబ్రవరి 8

మంత్రివర్గ విస్తరణ కోసం ఎంతో ఆతృతగా ఎదురు చూస్తున్న కాంగ్రెస్ నేతల ఆశలపై అధిష్ఠానం నీళ్లు చల్లింది. మంత్రివర్గ కేటాయింపుపై ఏకాభిప్రాయం కుదరనందున ఇప్పుడప్పుడే కొత్త అమాత్యులకు చోటు లేదని కాంగ్రెస్ పెద్దలు చెప్పినట్లు సీఎం రేవంత్‌రెడ్డి తేల్చిచెప్పారు. ఎప్పుడనేది కూడా ఇప్పుడే చెప్పలేమన్నారన్నారు. మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడిన రేవంత్...పలు అంశాలపై చర్చించారు. కేటీఆర్, హరీశ్‌రావు అరెస్ట్‌కు ఇప్పుడే తొందరలేదన్న ఆయన... ప్రధాని మోదీ ఓబీసీనే కాదని....నాడు సీఎం పదవిని అడ్డుపెట్టుకుని ఓబీసీ హోదా సంపాదించారన్నారు. కులగణన పకడ్బందీగా చేపట్టామని...ఏ ఒక్క వర్గం నుంచి వ్యతిరేకత ఎదురవ్వకుండా చరిత్రలో ఇంత శాస్త్రీయంగా కులగణన చేపట్టినవారు ఎవరూ లేరని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. కులగణనకు చట్టబద్ధత కల్పిస్తామని ఆయన ప్రకటించారు. గతంలో బీఆర్ఎస్ హయాంలో చేసిన సమగ్ర కుటుంబ సర్వేలో ముస్లింలతో కలుపుకుని ఓబీసీలు 51శాతం ఉంటే ఇప్పుడు 56 శాతానికి పైగా పెరిగింది. గతంలో 21శాతం ఉన్న ఓసీ(OC)ల సంఖ్య 15శాతానికి పడిపోయింది. ఇంత శాస్త్రీయంగా లెక్కలు ఉన్నా....విపక్షాలు అర్థంలేని ఆరోపణలు చేస్తున్నాయని రేవంత్‌రెడ్డి మండిపడ్డారు.క్రైస్తవులు అన్ని వర్గాల్లో ఉన్నారు కాబట్టి వారిని...జైన్‌లు,సిక్కులు చాలా తక్కువ సంఖ్యలో ఉన్నారు కాబట్టి వారిని ప్రత్యేకవర్గంగా లెక్కకట్టలేదని సీఎం తెలిపారు.ముఖ్యమంత్రి పీఠాన్ని ఓబీసీ(లకు ఇవ్వాలని డిమాండ్ చేసే హక్కు,అర్హత రెండూ బీజేపీ(కి లేదని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. దిల్లీలో అధిష్ఠాన పెద్దలను కలిసిన అనంతరం మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడిన సీఎం....సీఎం పీఠం బీసీలకు ఇవ్వాలంటున్న బీజేపీ..రెండు తెలుగురాష్ట్రాల్లో వారి అధ్యక్షులను మాత్రం అగ్రవర్ణాలకు కట్టబెట్టిందన్నారు. బీసీలను తప్పించి మరీ చేజిక్కించుకున్నారన్నారు. బీసీలైన బండి సంజయ్ అధ్యక్ష పదవిని, సికింద్రాబాద్ నుంచి ఎప్పుడూ గెలుపొందే దత్తాత్రేయ నుంచి లోక్‌సభ స్థానాన్ని లాగేసుకున్నది కిషన్‌రెడ్డేనన్నారు. బీజేపీ శాసనసభాపక్షం నేత మహేశ్వర్‌రెడ్డిని కూడా కిషన్‌రెడ్డే నియమించారని సీఎం గుర్తు చేశారు. వాళ్లు పదేపదే చెప్పుకుంటున్న ప్రధాని నరేంద్ర మోదీ కూడా ఓబీసీ కాదని... నాడు ముఖ్యమంత్రి పదవిని అడ్డం పెట్టుకొని ఆయన కన్వర్ట్ అయ్యారన్నారు.

> **కులగణనకు చట్టబద్ధత కల్పిస్తామని ఆయన ప్రకటించారు. గతంలో బీఆర్ఎస్ హయాంలో చేసిన సమగ్ర కుటుంబ సర్వేలో ముస్లింలతో కలుపుకుని ఓబీసీలు 51శాతం ఉంటే ఇప్పుడు 56 శాతానికి పైగా పెరిగింది. గతంలో 21శాతం ఉన్న ఓసీ(OC)ల సంఖ్య 15శాతానికి పడిపోయింది. ఇంత శాస్త్రీయంగా లెక్కలు ఉన్నా....విపక్షాలు అర్థంలేని ఆరోపణలు చేస్తున్నాయని రేవంత్‌రెడ్డి మండిపడ్డారు.క్రైస్తవులు అన్ని వర్గాల్లో ఉన్నారు కాబట్టి వారిని...జైన్‌లు,సిక్కులు చాలా తక్కువ సంఖ్యలో ఉన్నారు కాబట్టి వారిని ప్రత్యేకవర్గంగా లెక్కకట్టలేదని సీఎం తెలిపారు. ముఖ్యమంత్రి పీఠాన్ని ఓబీసీ(లకు ఇవ్వాలని డిమాండ్ చేసే హక్కు,అర్హత రెండూ బీజేపీ(కి లేదని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు.**

2001 వరకు అగ్రవర్ణాల్లో ఉన్న ఆయన కులాన్ని ఆయన సీఎం అయిన తర్వాత బీసీల్లో కలిపారని గుర్తు చేశారు.ముస్లింలకు 4శాతం రిజర్వేషన్లు ఉన్నా వారి సంఖ్య ఖచ్చితంగా లేకపోవడం వల్ల ఈ రిజర్వేషన్ల అంశంలో సుప్రీంకోర్టులో పెండింగ్‌లో ఉందని...ఇప్పుడు కులగణన ద్వారా ముస్లింల సంఖ్య తేల్చడంతో ఈ లెక్కలు కోర్టుకు సమర్పిస్తే...వారికి న్యాయంగా రావాల్సిన రిజర్వేషన్ ఫలాలు అందుతాయన్నారు. తాజా లెక్కల ప్రకారం ముస్లింలలో 10.08శాతం ఓబీసీలు ఉన్నా...వారికి బీసీఈ కిందఇచ్చిన 4శాతం రిజర్వేషన్ మాత్రమే వర్తిస్తుందని... అందువల్ల ఓబీసీలు భయపడాల్సిన పనిలేదని సీఎం తెలిపారు. గతంలో బీఆర్ఎస్ హయంలో చేసిన సమగ్ర కుటుంబ సర్వే మొత్తం తప్పుల తడకన్న సీఎం రేవంత్‌రెడ్డి....ఎస్సీ ఉపకులాలు 82 ఉన్నట్లు తప్పుడు లెక్కలు చెప్పారని వాస్తవంగా ఉన్నది 59 అన్నారు. ఎలాంటి తప్పులు తలెత్తకుండా శాస్త్రీయంగా సర్వే చేయడం వల్లే 50 రోజులు పట్టిందన్నారు. ఈ కులగణనకు త్వరలోనే చట్టబద్ధత తీసుకొస్తామన్నారు. అలాగే ఎస్సీ వర్గీకరణకు సంబంధించిన జ్యుడిషియల్ కమిషన్ ఇచ్చిన నివేదికను యథాతథంగా అమలు చేశాం తప్ప....ఇందులో రాష్ట్ర ప్రభుత్వం జోక్యం ఏమీ లేదన్నారు. స్థానిక సంస్థల్లో బీసీల రిజర్వేషన్లు 42 శాతానికి పెంచడం ఇప్పుడప్పుడే సాధ్యం కాదని... ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లు మినహాయించిన తర్వాత 50 శాతం లోపు మిగిలిన రిజర్వేషన్ల ఇవ్వాలని సుప్రీంకోర్టు స్పష్టంగా చెప్పినందున బీసీలకు ఇవ్వలేమన్నారు. 50 శాతానికి మించి రిజర్వేషన్లు ఇవ్వాలంటే మాత్రం రాజ్యాంగ సవరణ చేయాల్సిందేనన్నారు. అందుకే మేం పార్టీ తరపున ఓబీసీ రిజర్వేషన్లు అమలు చేస్తామని చెప్పలేదని సీఎం రేవంత్‌రెడ్డి గుర్తు చేశారు. బీసీ కులగణనపై మండల,జిల్లా,రాష్ట్రస్థాయిలో బహిరంగ సభలు నిర్వహించనున్నట్లు సీఎం తెలిపారు. కాంగ్రెస్ అధిష్ఠానం అమోదం తర్వాతే కులగణన చేపట్టామన్నారు.బీఆర్ఎస్ నేతలు కేటీఆర్, హరీశ్‌ను అరెస్ట్ చేయాలన్న తొందరేమీ తనకు లేదని రేవంత్‌రెడ్డి తెలిపారు. వ్యవస్థలన్నీ చట్టప్రకారం తమ పని తాము చేసుకుంటూపోతాయన్నారు.

## తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఒక ఉదాహరణ




నినాదంతో సమగ్ర, సమ్మిళిత అభివృద్ధి కార్యాచరణ తీసుకున్నాం. హైదరాబాద్ ను విశ్వనగరంగా తీర్చిదిద్దే ప్రణాళికలను ఇప్పటికే అమలు చేస్తున్నాం. అంతర్జాతీయ పెట్టుబడులకు తెలంగాణ కేంద్రంగా మారుతోంది. ఇటీవల దావోస్ ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సులో రాష్ట్రానికి రూ.1.82 లక్షల కోట్ల విలువైన పెట్టుబడులు వచ్చాయి. పారిశ్రామిక రంగం అభివృద్ధితో పాటు అన్ని వర్గాలకు సంక్షేమాన్నీ సమర్థవంతంగా అమలు చేస్తున్నాం. ముఖ్యంగా రైతులకు 24 గంటలు ఉచిత విద్యుత్ సరఫరా, ఎకరాకు రూ.12 వేలు రైతు భరోసా, భూమి లేని కుటుంబాలకు ఏడాదికి రూ.12 వేలు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇస్తున్నాం. పంటలకు కనీస మద్దతు ధరతో పాటు క్వింటాకు రూ.500 బోనస్ ఇస్తున్నాం. దేశంలోనే రైతులకు రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేసిన ఏకైక రాష్ట్రం తెలంగాణ. 25 లక్షల రైతు కుటుంబాలకు రూ.21 వేల కోట్ల రుణ మాఫీ చేశాం. సామాజిక న్యాయం కాంగ్రెస్ పార్టీ విధానం. సమగ్ర కుల సర్వే చేసిన తొలి రాష్ట్రం తెలంగాణ. సుప్రీంకోర్టు తీర్పు మేరకు ఎస్సీ వర్గీకరణను అమలుకు పూనుకున్న తొలి రాష్ట్రం కూడా తెలంగాణే. ఈ అంశాలను అసెంబ్లీలో ప్రవేశపెట్టిన ఫిబ్రవరి 4వ తేదీని ఏటా 'తెలంగాణ సామాజిక న్యాయ దినోత్సవం'గా జరుపుకుంటాం. జనాభా దామాషా ప్రకారం బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు వనరులు సమకూర్చుతాం. సుపరిపాలన ఏడాదిలోనే ఎంత మార్పు తెస్తుందనేందుకు తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఒక ఉదాహరణ. కేంద్ర ప్రభుత్వ తాజా ఆర్థిక సర్వే నివేదిక ప్రకారం అతి తక్కువ ద్రవ్యోల్బణం ఉన్న రాష్ట్రం తెలంగాణ. తలసరి ఆదాయంలోనూ ప్రథమ స్థానంలో ఉన్నాం. తెలంగాణ ఒక ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థ అయితే అది భారతదేశ వృద్ధికి ప్రయోజనం కాదా? మరి కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు అండగా ఎందుకు ఉండటం లేదు? ప్రత్యేకించి దక్షిణాది రాష్ట్రాలు, బీజేపీయేతర ప్రభుత్వాలు ఉన్న రాష్ట్రాలకు కేంద్రం ఎందుకు మద్దతుగా నిలవడం లేదు?" అని ముఖ్యమంత్రి ప్రశ్నించారు.

## చైనా ఛాంగే మిషన్

పోస్ట్ తన కథనంలో వెల్లడించింది. భవిష్యత్తులో చంద్రునిపై శాస్త్రీయ పరిశోధనలు, మానవ స్థావరాల ఏర్పాటు కోసం చైనా ఇప్పటికే అనేక మిషన్లను ప్రణాళికాబద్ధంగా అమలు చేస్తోంది.చైనా 2026లో చేపట్టనున్న ఛాంగే7 మిషన్‌లో భాగంగా ఈ ఫ్లయింగ్ రోబో డిటెక్టర్‌ను చంద్రునిపైకి పంపనుంది. దీనితో పాటు ఒక ఆర్బిటర్, ల్యాండర్, రోవర్ కూడా ఈ మిషన్‌లో ఉండనున్నాయి. చంద్రుడి దక్షిణ ధ్రువంపై గడ్డకట్టిన మంచు (ఫ్రోజెన్ వాటర్) ఉన్న ప్రాంతాలను కనుగొనడం, ఆ నీటి ప్రయాణ మార్గాలను విశ్లేషించడం ఈ మిషన్ ప్రధాన లక్ష్యం.ఈ మిషన్ ద్వారా చంద్రునిపై నీరు ఉన్న ప్రదేశాలను ఖచ్చితంగా గుర్తిస్తే, భూమి నుంచి నీటిని అక్కడికి తరలించాల్సిన అవసరం తగ్గిపోతుంది. దీని వల్ల వ్యయ భారం గణనీయంగా తగ్గుతుందని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. అంతేకాదు, భవిష్యత్తులో చంద్రునిపై మానవ నివాసాల ఏర్పాటుకు ఇది కీలక ముందడుగు కానుంది. అంతర్జాతీయంగా చంద్ర, అంగారక అన్వేషణల్లో చైనా అత్యంత శక్తివంతమైన పోటీదారుగా ఎదుగుతున్న సూచనలు కనిపిస్తున్నాయి.ఈ రోబో అత్యంత ఆధునిక సాంకేతికతను ఉపయోగించి రూపొందించబడింది. ఇది గాల్లోకి ఎగిరిన తర్వాత డజన్ల కొద్దీ మైళ్లు ప్రయాణించగలదు. ఎగువ దిగువ ప్రాంతాల్లో కూడా ఇది సులువుగా ల్యాండ్ అవ్వగలదు.ఎగుడుదిగుడు ప్రాంతాలపై సాఫీగా ప్రయాణించేందుకు ప్రత్యేకమైన కాళ్లు అమర్చారు. నాలుగు ఇంధన ట్యాంకులు, చిన్న థ్రస్టర్లు అమర్చారు. దీని టేకాఫ్, ల్యాండింగ్ అత్యంత సులభతరం చేశారు. మైనస్ 100 డిగ్రీల ఉష్ణోగ్రతలను తట్టుకునేలా రూపొందించారు.ఈ రోబో ఎలా పనిచేస్తుందో వివరిస్తూ ప్రాజెక్ట్ డిప్యూటీ చీఫ్ డిజైనర్ టాంగ్ యూహువా మాట్లాడుతూ, "మనిషి ఎత్తైన ప్రదేశం నుంచి దూకినప్పుడు కాళ్లను కొంచెం మడతపెట్టుకుంటాడే, ఇదీ అలాగే కదలుతుంది. కఠినమైన భౌగోళిక ప్రాంతాల్లో కూడా ఇది స్వేచ్ఛగా తిరగగలదు" అని తెలిపారు.భవిష్యత్తులో చంద్రునిపై శాస్త్రీయ పరిశోధనలతో పాటు మానవ స్థావరాల ఏర్పాటు చేయాలని చైనా భావిస్తోంది. ఇందుకోసం మూలాత సేవలు, నీటి వనరులు, నివాస ఏర్పాటుకు అవసరమైన క్షేత్రస్థాయి పరిశోధనలు ఇప్పటికే చేపట్టింది. 2026లో ఛాంగే7 మిషన్ విజయవంతమైతే, చంద్రునిపై స్థిరమైన మానవ నివాసాలకు మార్గం సుగమమవుతుంది.చంద్రునిపై నీటి వనరుల గురించి ఖచ్చితమైన సమాచారం లభిస్తే, భవిష్యత్తులో అంగారక అన్వేషణను కూడా మరింత వేగంగా కొనసాగించవచ్చు. అందుకే, చంద్రునిపై స్థిరమైన స్థావరం ఏర్పాటు చేయడం ద్వారా అంగారక యాత్రల వ్యయాన్ని తగ్గించుకోవాలని చైనా ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ప్రాజెక్ట్ చీఫ్ డిజైనర్ వూ వెరెన్ మాట్లాడుతూ, "ఛాంగే7 మిషన్ భారీ సవాళ్లను ఎదుర్కొంటోంది. దీన్ని మైనస్ 100 డిగ్రీల ఉష్ణోగ్రతలను తట్టుకునేలా రూపొందించాం. ఇది భవిష్యత్తు చంద్ర అన్వేషణకు అత్యంత ముఖ్యమైన మిషన్" అని వ్యాఖ్యానించారు.చైనా ఇప్పటికే తన సొంత తియాన్‌గాంగ్ అంతరిక్ష కేంద్రాన్ని నిర్మించింది. అంతేకాకుండా, అక్కడ వ్యోమగాములను పంపించి ప్రయోగాలను కూడా విజయవంతంగా నిర్వహించింది. ఇప్పుడు చంద్రుడిపై మరింత విస్తృతంగా పరిశోధనలు చేయాలని చూస్తోంది.

## రైతు భరోసా..

ప్రభుత్వం ప్రణాళికలు వేసింది. పంచాయతీ ఎన్నికల నిర్వహణ, ఒక్కో గ్రామంలో పథకం అమలు అంత తేలికగా కాదని అధికారులు భావిస్తున్నారు. దీంతో నాలుగు పథకాల్లో తొలుత నేరుగా లబ్దిదారుల ఖాతాల్లో నిధులు జమ చేయాలని సర్కార్ నిర్ణయించింది. రైతు భరోసాతో పాటు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల అర్హుల డేటా స్పష్టంగా ఉందని సమాచారం. రాష్ట్రంలో సాగుకు పనికిరాని భూములు రెండున్నర లక్షల ఎకరాలుగా అధికారులు గుర్తించారు. ఆ సర్వే నెంబర్లను బ్లాక్ చేశారు. అనంతరం మిగిలిన కోటి 50 లక్షల ఎకరాలకు రైతు భరోసా ఇచ్చేందుకు అధికారులు ప్రతిపాదనలు పంపారు. ఒక్కో గ్రామానికి కాకుండా గతంలో చెల్లించినట్లుగానే ఎకరాల చొప్పున విడతల వారీగా రైతు భరోసా నిధులు జమ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇటీవల ఒక ఎకరా వరకు ఉన్న సుమారు 17 లక్షల మంది రైతుల ఖాతాల్లో నిధులను జమ చేశారు. రేపు లేదా ఎల్లుండి రెండు ఎకరాల వరకు భూమి ఉన్న వారికి రైతు భరోసా డబ్బులు జమచేయనుంది. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద భూములు లేని వ్యవసాయ కూలీల లెక్కలను ప్రభుత్వం తేల్చింది. వారి బ్యాంక్ ఖాతాల ఏక కాలంలో నిధులు జమ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.

**ఇందిరమ్మ ఇండ్లపై..**

రేషన్ కార్డుల ప్రక్రియ సైతం కొనసాగుతోంది. ప్రజాపాలన, గ్రామసభల్లో వచ్చిన దరఖాస్తులను కంప్యూటీకరిస్తున్నారు. అలాగే ఇందిరమ్మ ఇండ్ల విషయంలోనూ లబ్ధిదారుల గుర్తింపు దాదాపుగా పూర్తయింది. తొలి విడతలో నాలుగున్నర లక్షల మంది లబ్దిదారులను ఫైనల్ చేసేందుకు త్వరలోనే ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చే అవకాశం ఉంది. అర్హుల జాబితా ఫైనల్ అయితే లబ్దిదారుల ఖాతాల్లో తొలివిడతగా రూ.లక్ష చొప్పున వేస్తారు.

మొదటిపేజీ తరువాయి

## మావోయిస్టుల ఏరివేత..

ఇదే బీజాపూర్‌లో గత వారం జరిగిన ఎన్‌కౌంటర్‌లో 8మంది మావోయిస్టులు హతమయ్యారు. మావోయిస్ట్ ఏరివేత ఆపరేషన్‌లో భాగంగా భద్రతా దళాలు నక్సలైట్ల మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. ఫలితంగా 8మంది మరణించారు. గంగలూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని అటవీ ప్రాంతంలో ఉదయం సమయంలో భద్రతా సిబ్బంది సంయుక్తంగా నక్సలైట్ల ఏరివేత ఆపరేషన్ నిర్వహిస్తుండగా ఈ ఎదురుకాల్పులు జరిగాయి. డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్, స్పెషల్ టాస్క్‌ఫోర్స్, సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్, దాని ఎలైట్ యూనిట్ కోబ్రా (కమాండో బెటాలియన్ ఫర్ రెసల్యూట్ యాక్షన్) సిబ్బంది ఈ ఆపరేషన్‌లో పాల్గొన్నారని బస్తర్ రేంజ్ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ సుందరరాజ్ పీ తెలిపారు. ఈ ఏడాది ఛత్తీస్‌గఢ్‌లో జరిగిన ఎన్‌కౌంటర్‌లతో 50కిపైగా మంది మావోయిస్టులు హతమయ్యారు. గత వారం 8 మంది ప్రాణాలు కోల్పోయారు. జనవరి 16న బీజాపూర్ జిల్లాలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో 12 మంది మావోయిస్టులు హతమయ్యారు. ఇక్కడ జరిగిన ఎదురుకాల్పుల్లో 18 మంది మావోలు చనిపోయారని మావోయిస్టులు ఒక ప్రకటనలో అంగీకరించారు. గత ఏడాది రాష్ట్రంలో జరిగిన వేర్వేరు ఎన్‌కౌంటటర్ లలో 219 మంది మావోయిస్టులను భద్రతా దళాలు మట్టుబెట్టాయి. 2026 నాటికి నక్సలిజం ఉండదని, ఉండకూండా చేస్తామని కేంద్ర హోంమంత్రి అమిత్ షా చేసిన ప్రతిజ్ఞకు అనుగుణంగా భద్రతా దళాలు గత కొంతకాలంగా మావోయిస్టులను ఏరివేస్తున్నారు.

## మణిపూర్ సీఎం సింగ్ రాజీనామా

రాష్ట్రంలో జరుగుతున్న హింసాకాండపై ఆయన చాలా కాలంగా విమర్శలు ఎదుర్కొంటున్నారు. పలువురు పార్టీ ఎమ్మెల్యేలు కూడా ఆయనపై ఆగ్రహం వ్యక్తం చేశారు. దాదాపు 12 మంది ఎమ్మెల్యేలు నాయకత్వ మార్పు కోసం పట్టుబడుతున్నట్లు బీజేపీ వర్గాలు తెలిపాయి. ఓ వైపు మణిపూర్ హింసాకాండ, మరోవైపు బీరెన్ సింగ్ నాయకత్వ సామర్థ్యంపై బీజేపీలో పెరుగుతున్న అసంతృప్తిని చల్లార్చడానికి రాజీనామా చేసినట్టుగా తెలుస్తోంది. కాన్రాడ్ సంగ్మాకు చెందిన నేషనల్ పీపుల్స్ పార్టీ(ఎన్పీపీ) మద్దతు ఉపసంహరించుకున్నప్పటికీ బీజేపీకి మెజారిటీకి తగిన సంఖ్యాబలం ఉంది. అయితే పార్టీలోని కొందరు ఎమ్మెల్యేలు నాయకత్వ మార్పు డిమాండ్ ను లేవనెత్తారు. ఒకవేళ బలపరీక్ష జరిగితే ఈ అసంతృప్త ఎమ్మెల్యేలు పార్టీ విప్‌ను ఉల్లంఘిస్తే.. సంక్షోభానికి దారితీసే అవకాశం ఉంది. ఈ పరిస్థితి రాకుండా ఉండేందుకు పార్టీ కేంద్ర నాయకత్వంతో చర్చించిన తర్వాత ముఖ్యమంత్రి రాజీనామా చేయాలని నిర్ణయించుకున్నారు. మణిపూర్ ప్రజలకు సేవ చేయడం ఇప్పటివరకు గౌరవంగా భావిస్తున్నానని బీరెన్ సింగ్ తన రాజీనామాలో రాశారు. 'కేంద్ర ప్రభుత్వానికి నేను చాలా కృతజ్ఞుడను. సకాలంలో చర్యలు తీసుకున్నారు, సహాయం చేశారు. అభివృద్ధి పనులు చేశారు. మణిపురి ప్రయోజనాలను కాపాడటానికి అనేక ప్రాజెక్టులను కూడా ప్రారంభించారు. ఈ విధంగా పనిచేయడం కొనసాగించాలని నేను కేంద్ర ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తున్నాను.' అని బీరెన్ సింగ్ పేర్కొన్నారు. బీరెన్ సింగ్ రాజీనామా మణిపూర్ రాజకీయాల్లో గందరగోళం సృష్టించింది. రాష్ట్రంలో ఏం జరుగుతుందో ఇప్పుడు ఆసక్తిగా మారింది. ఇప్పుడు కేంద్ర ప్రభుత్వ పాత్ర కూడా ఇక్కడ ముఖ్యమైనదిగా భావిస్తున్నారు. శాంతిని పునరుద్ధరించడానికి చర్యలు తీసుకోవాల్సి ఉంది. వాస్తవానికి మణిపూర్‌లో మే 2023 నుండి జాతుల మధ్య వైరం కొనసాగుతోంది. మెయితీలు, కుకీలు అనే రెండు తెగల మధ్య జరుగుతున్న గొడవ దేశం మొత్తం చూస్తోంది. లోయలో మెయితీ సమాజం నియంత్రణలో ఉంది. కొండలపై కుకీలు ఆధిపత్యం చెలాయిస్తున్నారు. మెయితీలు, కుకీ తెగల మధ్య వివాదం చెలరేగి హింస జరిగింది. ఈ ఘటనలో 250 మందికి పైగా మరణించారు. 60,000 మందికి పైగా నిరాశ్రయులయ్యారు. 2024 చివరిలో జిరిబామ్‌లో ఆరు మృతదేహాలు దొరికాయి. తరువాత మరిన్ని నిరసనలు జరిగాయి. అనేక జిల్లాల్లో కర్ఫ్యూ విధించారు. ఇంటర్నెట్ సేవలను కూడా నిలిపివేశారు. మెయితీలు, కుకీ తెగల మధ్య భూమి, పలుకుబడి విషయాల్లో వివాదం ఉంది. మెల్లగా మొదలైన హింసా మణిపూర్‌ను అగ్నిగుండంలా మార్చింది. ఈ విషయాన్ని భారత్ మొత్తం చూసింది. మెయితీలు, కుకీల తెగల మధ్య అంతర్యుద్ధం కొనసాగుతూనే ఉంది. గతంలో ఈ వివాదానికి సంబంధించి బీరెన్ సింగ్ ఆడియో టేపు కూడా కలకలం సృష్టించింది.

## పల్నాడులో మాజీ మంత్రుల యుద్ధం



చిలకలూరిపేటలో ఇద్దరు మాజీ మంత్రుల మధ్య మాటల యుద్ధం మొదలైంది. టీడీపీ సీనియర్ నేత, ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు ప్రోద్బలంతో తనపై అక్రమంగా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టారని మాజీ మంత్రి, వైసీపీ నేత విడదల రజిని ఫైర్ అయ్యారు. తాను మరో 30 ఏళ్లు రాజకీయాల్లో ఉంటానని ప్రత్తిపాటి ఎక్కడ దాక్కున్నా బయటకు లాక్కొస్తానని స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. మాజీమంత్రి విడదల రజినిపై ఎస్సీ, ఎస్టీ వేధింపుల కేసు నమోదు చేశారు పోలీసులు. విడదల రజినికి పీఏలుగా పనిచేసిన జయ ఫణీంద్ర, రామకృష్ణ, చిలకలూరిపేట అర్బన్ సీఐ వి.సూర్యనారాయణపై కూడా కేసు నమోదు చేశారు. చిలకలూరిపేటకు చెందిన టీడీపీ దళిత నాయకుడు పిల్లి కోటి 2019లో విడదల రజినిపై సోషల్ మీడియాలో పోస్టు పెట్టారు. రజిని చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని పోస్టులు పెట్టారు. అందుకుగాను పిల్లి కోటిని 5 రోజులు పాటు చిలకలూరిపేట అర్బన్ పోలీస్ స్టేషన్‌లో పెట్టి చిత్రహింసలకు గురిచేశారని ఆరోపణలు ఉన్నాయి. ఈ ఘటనపై పిల్లి కోటి ఫిర్యాదుతో పోలీసులకు తాజాగా కేసు నమోదు చేశారు. తనపై, తన కుటుంబ సభ్యులపై అక్రమంగా కేసులు పెట్టారని మాజీ మంత్రి విడదల రజిని ఫైర్ అయ్యారు. చిలకలూరిపేటలో శనివారం మీడియాతో మాట్లాడుతూ... ప్రత్తిపాటి పుల్లారావు ఒక అందమైన కట్టు కథ తనపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టించారని ఆరోపించారు. 80 ఏళ్ల పైబడిన తన మామగారిపై, ఎక్కడో విదేశాల్లో ఉంటున్న తన మరిదిపై అక్రమ కేసులు పెట్టించారన్నారు. అక్రమ కేసులు పెట్టించి తన కుటుంబంపై కక్ష సాధిస్తున్నారని మండిపడ్డారు. "పుల్లారావు గుర్తుపెట్టుకో, నీకు కూడా కుటుంబం ఉంది. మళ్లీ వైసీపీ అధికారంలోకి వస్తుంది. నేను ఇంకా 3040 ఏళ్ల వరకు రాజకీయాల్లో ఉంటా. నువ్వు ఎక్కడికి పారిపోయినా, నువ్వెక్కడ దాక్కున్నా కచ్చితంగా నిన్ను లాక్కురావడం ఖాయం. ఆ రోజు వడ్డీతో సహా చెల్లిస్తాను. నా కుటుంబం జోలికి వచ్చినా, మా కార్యకర్తలు, నాయకులు జోలికి వచ్చినా సహించిలేదు. 2019లో జరిగిన ఘటనకు అందమైన కట్టు కథ అల్లి నాపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయించారు. హైకోర్టు నమోదు చేయమన్నదని చెబుతూ తప్పుడు ప్రచారం చేయిస్తున్నారు" విడదల రజిని వైసీపీ పాలనలో అభివృద్ధిపై దృష్టి పెడితే, ఎన్డీయే ప్రభుత్వంలో పుల్లారావు అరాచకంపై దృష్టి పెట్టారని మాజీ మంత్రి రజిని విమర్శించారు. అధికారంలో ఉన్నామని ఎగిరెగిరి పడుతున్న టీడీపీ నాయకులు, అధికారులు గుర్తుపెట్టుకోండని వార్నింగ్ ఇచ్చారు. అక్రమ కేసులు పెట్టి వైసీపీ నేతలను జైలుకు పంపిస్తే కచ్చితంగా దానికి అదే స్థాయిలో రియాక్షన్ ఉంటుందని హెచ్చరించారు. కూటమి సర్కార్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి చిలకలూరిపేటలో పేకాట, అక్రమ మైనింగ్, సెటిల్మెంట్లు, అన్యాయాలు అక్రమాలకు కేరాఫ్ అడ్రస్ గా మారిందని విడదల రజిని ఆరోపించారు. మాజీ మంత్రి విడదల రజిని వ్యాఖ్యలపై మాజీ మంత్రి, చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు కౌంటర్ ఇచ్చారు. విడదల రజిని చిలకలూరిపేటలో అరాచకాలు చేసి ఎన్నికల్లో గుంటూరుకు పారిపోయారన్నారు. ఇప్పుడు మళ్లీ దిక్కుతోచని స్థితిలో చిలకలూరిపేటకి వచ్చారని ఎద్దేవా చేశారు. చిలకలూరిపేటలో తన అనుచరులతో లెక్కలేనన్ని అవినీతి పనులు చేయించి గుంటూరు పారిపోయిన విషయం తెలిసిందే అన్నారు. గత ఎన్నికల్లో నమ్మి ఓటేసిన చిలకలూరిపేట వాసులను పూర్తిగా నాశనం చేశారన్నారు. ఈ 7 నెలలు ఎక్కడ దాక్కున్నారని ప్రశ్నించారు. విడదల రజిని అరాచకాలు మొత్తం బయటకు తీసి, తిన్నదంతా కక్కిస్తామని పుల్లారావు అన్నారు. "చిలకలూరిపేటకు, బీసీలకు రజిని తీరని అన్యాయం చేశారు. ఐదేళ్లకే దిక్కులేని రజినికి 30 ఏళ్ల రాజకీయం సాధ్యమేనా. అన్నేసి ఏళ్లు రజిని అసలు రాజకీయాల్లో ఉంటారా? ఓట్లేసిన చిలకలూరి ప్రజలను మోసం చేశావు. నమ్ముకుని పనిచేసిన నాయకుల్ని నట్టేట ముంచావు. 2019 ఎన్నికల్లో నాన్న, బాబాయ్ అని పిలిచి మోసం చేసి గుంటూరు పారిపోయావు. మళ్లీ ఇప్పుడు ఒక బీసీ, ఒక మహిళను అంటూ మాట్లాడుతున్నావు. నువ్వు అసలు మహిళవేనా?" అంటూ ప్రత్తిపాటి పుల్లారావు ఘాటు వ్యాఖ్యలుచేశారు.

jayabheridaily.com

# కాలభైరవుడు విచిత్ర చేష్టాలతో.. భయా ఆందోళనికి గురి అవుతున్న గ్రామస్తులు

**జయభేరి, చందంపేట :**

శునకం (కుక్క) విచిత్ర చేష్టాలతో బయో ఆందోలానికి గురి అవుతున్న చందంపేట మండలం తేల్ దేవరపల్లి గ్రామం నల్లగొండ జిల్లాలో ఈ సంఘటన జరుగుతుంది ఆదివారం గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గత ఐదు సంవత్సరాల నుండి శునకం కుక్క విచిత్ర చేష్టల తో.. వివిధ కారణాలతో గ్రామంలో ఎవరు మరణించిన వారి ఇంటి ముందు శునకం (కాలభైరవుడు ప్రత్యక్షం ) కుక్క చేరుకొని వారి దాన సమస్కారములు పూర్తయ్యే వరకు ప్రజలతో మమేకమై మరణించిన కాస్తం తో పాటు వారి వెంట శునకం, కుక్క వెళుతుంది. వెళ్లి దహన సమస్కారం అయిన తర్వాత శునకం కుక్క ప్రజలతో కలసి మళ్లీ మరణించిన వారి ఇంటికి చేరుకుంటుంది. మరణించిన వారి మూడు రోజుల తరువాత జరిగే దిన, దిశా కర్మ కార్యక్రమాలు నిర్వహించి వరకు అక్కడనే ఉంటుంది . దినాలు అయ్యే వరకు. ఆ శునకం (కుక్క ) వారి ఇంటి దగ్గరనే ఈ శునకం కుక్క ఉంటుంది.

ఈ గ్రామంలో ఒకరు మరణిస్తే వరుసగా నెల రెండు నెల లలోని ముగ్గురు మరణించడం .వెనకబడ్డ మారుమూల ప్రాంతం చందంపేట మండలం తెల్దేవరపల్లి గ్రామంలో ఇది ఒక చర్చనీయంగా జరిగింది ..ఈ వింతను చూసిన గ్రామస్తులు గత ఐదు సంవత్సరాల నుండి ఈ శునకం కుక్క రావడం గ్రామంలో ప్రజలు ఆశ్చర్య పోతున్నారు. ప్రజలు ఈ శునకం కుక్క వింతను చూసి అనేక అనుమా నాలు వ్యక్తం అవుతున్నాయి. గ్రామంలో ఏ కీడు ఉంది గ్రామంలో ప్రజలు చర్చనీయంగా మారింది.

అయితే శునకం కుక్క వింత చేస్తాలతో చూసి జనం వివిధ గుడులకు సంబంధించిన విషయాలను, బ్రాహ్మణులను సంప్రదిస్తున్నట్లు తెలిపారు. ఆదివారం గ్రామంలో పాత రామాలయమును తీసేసి నూతనంగా శ్రీ శ్రీ కోదండ రామా, రీ ఆంజనేయ స్వామి దేవాలయం భారీగా ఏర్పాటు చేయచూ, 7 సం ల ఇప్పటికీ



పూర్తి కాలేదు. అందుకే ఇలా జరుగుతున్నది అని నమ్ముతూ, శ్రీ కోదండ రామాలయం, ఆంజనేయ స్వామి దేవాలయం కూడా పూర్తి చేస్తే శునకం కుక్క పోతుందా! అనే విషయంపై అనేకమంది మేధావులు అభిప్రాయ వ్యక్తం చేస్తున్నారు. లేదా గ్రామంలో బొడ్రాయి నిర్మాణం చేస్తే మంచి జరుగుతుందని గ్రామస్తులు ప్రజల అభిప్రాయ వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తుంది .

కాలభైరవ గ్రామ సమస్య పరిష్కారం కోసం గ్రామస్తులు మమేకమై సమావేశం నిర్వహిస్తామని చెప్పగా, ఈరోజు ఆదివారం ఈ శునకం కుక్క గ్రామంలో ఉన్న గత 60 సంవత్సరాల నుండి ప్రతి వివిధ పంచాయతీ నిర్వహించే (రచ్చబండ) వేప చెట్టు దగ్గర గ్రామస్తులు చర్చిస్తుండగా శునకం కుక్క అక్కడికి చేరుకుంది. గమనించిన గ్రామస్తులు మళ్లీ ఆదివారం నికి ఈ సమావేశం వాయిదా వేయడం జరిగింది.

ఈ గ్రామ పెద్ద కీ.శై. శ్రీ సభావత్ భగవాన్ సాద్ శైవైక్యం చెంది కూడా సారిగా 5 సం.లు. ఇంకా వేచి చూడాల్సిందే గ్రామంలో ఏం జరుగుతుందో ! ఈ విషయంపై ప్రజలు నిమగ్నంలో ఉన్నారు. అయితే ఈ వింత శునకం కుక్క చూడటం ప్రతి జనం అర్థం కావడం లేదు అసలు గ్రామంలో ఏం జరుగుతుంది అనేది ఇది వ్యాధి రుచికమ లేక వింత శునకం కుక్క ను చూసిన ఎవరు పసిగట్ట లేకపోతున్నారు దీనిపై వివిధ శునకం వింత చేష్టాలతో ... జంతు పరిశోధకులు దీన్ని పసిగట్టగలరని గ్రామస్తులు కోరుచున్నారు... మళ్లీ ఆదివారం గ్రామంలో సమావేశం ఏర్పాటు చేయటానికి గ్రామస్తులు తేదీ ఒక నిర్ణయాన్ని నాయకులు ప్రజలు అందుబాటులో ఉండాలని కోరుకుంటున్నారు.

# అంబేద్కర్ సంఘం నూతన అధ్యక్షుని ఎన్నిక

- 45 ఓట్ల మెజారిటీతో ఘన విజయం

**జయభేరి, గజ్వేల్, ఫిబ్రవరి 09 :**



అంబేద్కర్ సంఘం నూతన అధ్యక్షునిగా గూడూరి నరేష్ కుమార్ 45 ఓట్ల మెజారిటీతో ఘన విజయం సాధించినారు. ఆర్ అండ్ ఆర్ కాలనీ పల్లెపహాడ్ గ్రామంలో ఆదివారం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ సంఘం అధ్యక్ష ఎన్నికలు నిర్వహించడం జరిగింది. అధ్యక్షుని పదవి కోసం ఇద్దరు పోటీ చేయగా ఈ పోటీలో నరేష్ కుమార్ గెలుపొందడం జరిగింది.

అనంతరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి జై భీమ్ అంటూ నినాదాలు చేస్తూ సంబరాలు నిర్వహించినారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నా మీద నమ్మకం తోటి నన్ను గెలిపించిన వారందరికీ ధన్యవాదాలు తెలిపారు. అంబేద్కర్ ఆశయ సాధన కోసం శాయశక్తుల నిరంతరం పోరాటం చేస్తానని గ్రామ ప్రజలకు అన్ని విధాల ముందుంటూ కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో మాజీ జెడ్ పి టి సి రాములు, వార్డ్ మెంబర్ రాజు, వార్డ్ మెంబర్ బాబు, ఎమ్మార్పీఎస్ నాయకులు శ్రీకాంత్, కరుణాకర్, బాబు, రాజు, ప్రవీణ్ కుమార్, మాజీ అధ్యక్షుడు రాజు, మాజీ అధ్యక్షుడు దుర్గయ్య, తాజా మాజీ అధ్యక్షుడు కరుణాకర్, అంబేద్కర్ సంఘం నాయకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంతాల పేదలకు వైద్యం అందించడంలో శ్రీ సత్య సాయి సేవ ట్రస్ట్ చేస్తున్న సేవలు అనిర్వచనీయమైనది

- దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

**జయభేరి, పిఏ పల్లి :**



పీ ఏ పల్లి మండల పరిధిలోని వద్దిపట్ల గ్రామంలోని ప్రాథమిక పాఠశాల ఆవరణలో శ్రీ సత్య సాయి సేవ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ సత్య సాయి సేవ ట్రస్ట్ వారి హెల్త్ క్యాంప్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై, రిబ్బన్ కట్ చేసి క్యాంపు ను ప్రారంభించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ శ్రీ సత్య సాయి సేవ ట్రస్ట్ వారు ఎమ్మెల్యే ని శాలువాతో సత్కరించారు. పేదలకు ఉచితంగా సేవలు అందిస్తున్న శ్రీ సత్య సాయి సేవ సంస్థ వారిని అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పేద ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించడం అభినందనీయం అని అన్నారు. గ్రామీణ ప్రాంతాల పేదలకు వైద్యం అందించడంలో శ్రీ సత్య సాయి సేవ ట్రస్ట్ వారు చేస్తున్న సేవలు అనిర్వచనీయమైనదని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. పిఏ మండలంలో 2 ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మంజూరు చేయబోతున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, జిల్లా ప్రధాన కార్యదర్శి కుక్కల గోవర్ధన్ రెడ్డి,మాజి ఎంపీపీ తెర సత్యం,నారాయణ, మండల పార్టీ అధ్యక్షులు ఎల్లయ్య యాదవ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సతీష్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొడియ నాయక్, నల్గొండ సూర్య హాస్పిటల్ డాక్టర్ పాల్వాయి వెంకట్ రెడ్డి, PACS చైర్మన్ మణిపాల్ రెడ్డి,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు రమేష్ నాయక్, మాజి సర్పంచ్ ఆంజనేయులు, గురువయ్య, సత్య సాయి సేవ సంస్థ రాష్ట్ర అధ్యక్షులు వెంకట్ రావు, సేవాదళ్ వాసుదేవ రావు, లక్ష్మినారాయణ,కృష్ణ కుమార్,శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# యువతకు మరోసారి అన్యాయం

- మంద సుచందర్ డివైఎఫ్ఐ మండల కార్యదర్శి

**జయభేరి, హసన్ పర్తి, ఫిబ్రవరి 09:**



కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన తాజా బడ్జెట్ దేశ యువతకు మరోసారి తీవ్ర నిరాశను మిగిల్చింది. ఉద్యోగ అవకాశాలు సృష్టించేందుకు, విద్యా రంగాన్ని బలోపేతం చేసేందుకు తగిన ప్రణాళికలు లేకుండా, కార్పొరేట్ సంస్థలకు లబ్ధి చేకూర్చే విధంగా బడ్జెట్ రూపొందించబడింది. ఈ బడ్జెట్ లో ప్రధానంగా యువతపై చూపించిన నిర్లక్ష్య అంశాలు ఉద్యోగ కల్పనపై ఉపేక్ష, దేశంలో నిరుద్యోగిత తీవ్రంగా పెరుగుతుండగా, కొత్తగా ఉద్యోగ అవకాశాలు సృష్టించే విధమైన చర్యలు ఈ బడ్జెట్ లో కనిపించలేదు. ప్రభుత్వ రంగంలో ఉద్యోగాల కోత కొనసాగిస్తూ, నిరుద్యోగ యువతను మరింత నిరాశకు గురిచేశారు. అంతేకాకుండా విద్యా రంగానికి తక్కువ కేటాయింపులు చేశారు. ప్రభుత్వ విద్యా సంస్థలకు తగిన విధంగా నిధులు కేటాయించలేదు. ప్రైవేటీకరణను ప్రోత్సహించే విధంగా నిర్ణయాలు తీసుకోవడం, సామాన్యుల పిల్లలకు ఉన్నత విద్యను కలవరపెట్టేలా ఉంది. ఉద్యోగంలో ఉన్నా అనిశ్చితి, కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ విధానాలను ప్రోత్సహిస్తూ, శాశ్వత ఉద్యోగ భద్రతను దూరం చేస్తోంది. ఆర్థిక అసమతుల్యతను పెంచే విధంగా కార్మిక హక్కులను హరించే విధానం కొనసాగింది. రుణభారం పెరిగి విద్యా రుణాలపై భారం పెరిగాయి. స్కాలర్‌షిప్‌లు తక్కువయ్యాయి. సామాన్య వర్గాల విద్యార్థులకు సదుపాయాలు కల్పించకపోవడం వల్ల పేద విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారింది. ఈ బడ్జెట్ యువత భవిష్యత్తును అంధకారంలోకి నెట్టే విధంగా ఉంది. డివై ఎఫ్ఐ ఈ బడ్జెట్ ను ఖండిస్తూ, నిరుద్యోగులకు న్యాయం జరిగే వరకు పోరాడుతుంది. ఈ కార్యక్రమంలో డిఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తిరుపతి మండల కార్యకర్తలు సుమన్ హర్ష సుధాకర్ తిరుపతి వెంకన్న వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# టీబిఈఎస్ఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు గా గోవర్ధన్ ఎన్నిక

- హర్షం వ్యక్తం చేసిన సోదా రామకృష్ణ

**జయభేరి, పరకాల, ఫిబ్రవరి 09:**

టీబిఈఎస్ఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడిగా లావుడ్య గోవర్ధన్ నియామకం పట్ల హర్షం వ్యక్తం చేసిన పరకాల ఆర్టీసి డిపో ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ యూనియన్ గౌరవ అధ్యక్షులు సోదా రామకృష్ణ. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ టీబిఈఎస్ఎస్ తెలంగాణ రాష్ట్రం నియామకం, తెలంగాణ రాష్ట్రంలో టీబి ఈఎస్ఎస్ సంఘాన్ని బలోపేతం చేయడానికి రాష్ట్రంలోని ఆయా జిల్లాల నుండి రాష్ట్ర పదవులను ఆయా జిల్లా బాధ్యులతో సంప్రదింపులు జరిపి జిల్లాలకు చెందిన నాయకులకు రాష్ట్ర కమిటీ లో స్థానం కల్పించడం జరిగింది, ఈ కమిటీలో హనుమకొండ జిల్లా నుండి రాష్ట్ర కార్యవర్గంలో చోటు దక్కింది, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులుగా లావుడ్య గోవర్ధన్ ని నియమించినట్లు రాష్ట్ర కమిటీ ద్వారా ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతానికి లావుడ్య గోవర్ధన్ గారు పరకాల అర్టీసి డిపో ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులుగా కొనసాగుతున్నారు.

# ఫిట్స్ తో కూలీ మృతి



**జయభేరి, ఫిబ్రవరి 9 :**

ఫిట్స్ వచ్చి ఓ వ్యక్తి మృతి చెందారు. ఈ సంఘటన మేడ్చల్ జిల్లా కేశవరం గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన బొగ్గుల సత్తయ్య కుమారుడు అయిన గణేష్ (32) కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఈ క్రమంలో తప్పెట్ల రాములు పొలం వద్ద పనులు నిర్వర్తించడానికి వచ్చాడు. అయితే పనులు చేస్తున్న గణేష్ కు ఫిట్స్ రావడంతో అక్కడే పడిపోయాడు. అయితే అక్కడే పనిచేస్తున్న కొంతమంది గణేష్ పడిపోయి ఉండడాన్ని గమనించి ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందారనీ వైద్యులు వెల్లడించారు. ఈ మేరకు శామీర్ పేట పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



# ప్రమీల కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన చేగువేరా యూత్

- వార్డులో ఎవరికి ఆపద వచ్చినా ముందుంటామని వెల్లడి

**జయభేరి, పరకాల, ఫిబ్రవరి 09:**

ఆదివారం పరకాల మున్సిపల్ పరిధిలోని రెండో వార్డుకు చెందిన శనిగరపు ప్రమీల గత కొద్ది రోజుల క్రితం మరణించినారు వారి కుటుంబానికి చేగువేరా యూత్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం అందించడం జరిగింది. వార్డులో ఏ ఒక్క కుటుంబానికి ఆపద వచ్చిన చేగువేరా యూత్ అండగా ఉంటుందని ఏ సందర్భంగా యూత్ సభ్యులు తెలియచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూత్ నాయకులు బొచ్చు అనిల్ , బొచ్చు కళ్యాణ్, బొచ్చు నాగరాజు రైరకులా అనిల్, బొచ్చు కిషోర్ బొచ్చురాజు, ఒంటేరు కళ్యాణ్, చరణ్, చిరంజీవి మంద రోషన్, శశి కుమార్, శీను, బొమ్మ కంటి సృజన తదితరులు పాల్గొన్నారు.


# నివాళులు అర్పించిన కాంగ్రేస్ నాయకులు



**జయభేరి, పరకాల, ఫిబ్రవరి 09:**


ప్రియతమ నాయకులు పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అత్యంత సన్నిహితుడు సంతోష్ అత్తమ్మ ప్రథమ వర్ధంతి సందర్భంగా చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ పరకాల మండల అధ్యక్షులు కట్కూరి దేవేందర్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ దాసరి బిక్షపతి, సమన్వయ కమిటీ సభ్యులు సోదా రామకృష్ణ, పరకాల పట్టణ అధ్యక్షులు కోయ్యడ శ్రీనివాస్, కుంకుమేశ్వర ఆలయ కమిటీ చైర్మన్ కొలుగూరి రాజేశ్వరరావు, మాజీ ఎంపిటిసిలు పర్నేం మల్లారెడ్డి, కొత్తపల్లి రవి, మాజీ సర్పంచులు అల్లం రఘు నారాయణ, ఇనుగాల రమేష్, ఎస్సీ సెల్ అధ్యక్షులు బొమ్మకంటి చంద్రమౌళి, పరకాల పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ మంద నాగరాజు, కాంగ్రెస్ నాయకులు దుగ్యాల రాజేశ్వరరావు, ఏజిపి లక్కం శంకర్, మచ్చ సుమన్, తోట రవీందర్, కోటి, శివప్రసాద్, నాగుర్ల శ్రీనివాస్, కోడెపాక ఐలయ్య మంద వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# తల్లి జ్ఞాపకార్థం లక్ష గాయత్రి జప యజ్ఞం నిర్వహించిన కూతుర్లు




**జయభేరి, మిర్యాలగూడెం :**

మిర్యాలగూడ అశోక్ నగర్ స్వగృహం నందు ఏచూరి రాములమ్మ ప్రథమ వర్ధంతి సందర్భంగా వారి పెద్ద అల్లుడు వెంపటి వెంకటేశ్వర్లు కుమార్తె వెంపటి లక్ష్మి చిన్నల్లుడు కొండూరు ప్రవీణ్ కుమార్ కుమార్తె కొండూరు ప్రసన్నలక్ష్మి అశోక్ నగర్ లోని వారి స్వస్థలము నందు లక్ష గాయత్రి జప యజ్ఞాన్ని అద్భుతంగా నిర్వహించి యజ్ఞం నిర్వహించినారు. విచ్చేసిన అతిథులందరికీ యజ్ఞ నిర్వాహకులకు గాయత్రీ మాత ఆశీస్సులు లభించాయి. వచ్చిన నిర్వాహకులు యజ్ఞంతోపాటు లక్ష గాయత్రి జప యజ్ఞం తల్లి జ్ఞాపకార్థం నిర్వహించడం చాలా మంచిగా ఉన్నదని కొనియాడారు.



# ప్రతి ఒక్కరూ రేణుక ఎల్లమ్మ తల్లి అనుగ్రహం పొందాలి

- దైవచింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుంది
- ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలి
- మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్



**జయభేరి, కొండమల్లేపల్లి :**

ప్రతి ఒక్కరూ రేణుక ఎల్లమ్మ తల్లి అనుగ్రహం పొందాలి అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. ఆదివారం కొండమల్లెపల్లి మండల కేంద్రంలో రేణుక ఎల్లమ్మ దేవాలయం మూడో వార్షికోత్సవం సందర్భంగా రేణుక ఎల్లమ్మ దేవాలయంలో మాజీ శాసన సభ్యులు రవీంద్ర కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.....దైవచింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుంది అని అయన తెలిపారు. ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలి అని అయన అన్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ గారిని ఆలయ కమిటీ సభ్యులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కేసాని లింగా రెడ్డి, యువజన విభాగం అధ్యక్షుడు రమావత్ తులసి రామ్ నాయక్, మాజీ వార్డు సభ్యులు సత్యం, వడ్యా బాలు, జోహార్ లాల్, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

ప్రభాత జయభేరి

# రైతన్న ఎందుకీ అరువు.. ఎక్కడికి నీ పరుగు...

✍ జయభేరి, అనంతపురం:



భారతదేశం వ్యవసాయ ప్రధాన దేశం కానీ వ్యవసాయం చేస్తున్న రైతులకు లాభాల కంటే నష్టాలు ఎక్కువగా వస్తున్నాయి. చూసుకున్నట్లయితే గత 15 సంవత్సరాలలో భారత దేశంలో 3,19,598 రైతులు రైతు కూలీలు ఆత్మహత్యలు చేసుకున్నారంటే పరిస్థితి ఎలా ఘోరంగా ఉందో అని అర్థం చేసుకోవచ్చు. అందులో తెలుగు రాష్ట్రాల్లోనే 8946 మంది రైతులు రైతు కూలీలు ఆత్మహత్యలు చేసుకున్నటువంటి పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అద్దపడుతుంది.
విత్తనాలైన అక్షరాలతో ప్రకృతి ఒడిలో పుడమి ఒడిలో స్వేదం విడిచి సేద్యం చేసే రైతుకు చివరికి కన్నీళ్లు మిగలడానికి ప్రధాన కారణాలు ఇవి :

**అధిక పెట్టుబడులు, అప్పులు:**
పంట సాగు కోసం రైతులు చాలా రకాలుగా ఖర్చులను భరించాల్సి వస్తుంది. విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు, కూలీల ఖర్చులు, నీటి నిర్వహణ మొదలైనవాన్ని రైతుకు భారమవుతున్నాయి. వీటి ఖర్చులను భరించలేక రైతులు బ్యాంకులు లేదా ప్రైవేటు వ్యక్తుల దగ్గర అధిక వడ్డీలకు అప్పు తీసుకుంటున్నారు. కొన్నిసార్లు దిగుబడి సరిగ్గా రాక మార్కెట్లో రేటు సరిగా ఉండక అప్పు తీర్చలేని పరిస్థితులలో రైతులు విపరీత నిర్ణయం తీసుకుంటున్నారు.

**మితిమీరన రసాయన ఎరువులు పురుగు మందులు వాడకం:**
భూమి సారవంతంగా ఉంటేనే దిగుబడులు బలవంతంగా ఉంటుందని విషయాన్ని మరిచి. అధిక దిగుబడులు కోసం రైతులు విపరీతంగా రసాయన ఎరువులను పురుగుమందులను వాడడం వల్ల భూమిలో ఉన్న మిత్ర సూక్ష్మజీవులు పంటకు ఉపయోగపడే మిత్ర జీవులు చనిపోయి భూమి నిస్సారంగా మారడం భూమిలో ఉండే సహజ పోషకాలు నశించడం వంటివి జరగడం వల్ల భూమి సారం తగ్గి దిగుబడులు తగ్గడం, పంటల్లో రోగనిరోధక శక్తి క్షనిమచడం వంటివి జరుగుతాయి.
ఈ పంట వాడకం వల్ల పర్యావరణ కాలుష్యం నీటి కాలుష్యం జరిగి అనారోగ్య సమస్యలు వస్తాయి.
నేల రకాలను బట్టి రైతు పంటలను సాగు చేయకపోవడం భూసార పరీక్షలపై రైతులు అవగాహన లేకపోవడం.
మార్కెట్ డిమాండ్ ను బట్టి రైతు పంటలను సాగు చేయలేకపోవడం వంటివి కూడా రైతులకు వ్యవసాయంలో ఆర్థికంగా నష్టాన్ని చేకూరుస్తున్నాయి.
రైతులు వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకోవడానికి కొన్ని పరిష్కార మార్గాలు
భూసార పరీక్షలు చేయించుకునే నేలకు అనువైన పంటలను సాగు చేసి తెలివైన వ్యవసాయం చేయడం.
జీవన సేంద్రియ ఎరువులు వాడకం భూమి ఉంటేనే రైతులు జీవితాల్లో వెలుగు ఉంటుంది. జీవన ఎరువులు సేంద్రియ ఎరువులు వాడి నీళ్లలో సారవంతంను పెంచుకోవడం ద్వారా అధిక దిగుబడులను పొందవచ్చు.
సహజ వ్యవసాయ విధానాలను పాటించడం ద్వారా



పెట్టుబడులను తగ్గించుకోవడం
రైతు స్థాయిలోనే విత్తనాలను వేసుకోవడం ద్వారా నాణ్యమైన విత్తనాలను పొందడం.
సమగ్ర నీటినిర్వాన తక్కువ నీటిలో సాగు చేసి పట్టుదలతో ఆలోచించి, నీటి కుంటలను ఏర్పాటు చేసుకోవడం ద్వారా పంటలకు నీటి కొరతను అధిగమించవచ్చు.
సామాగ్ర వ్యవసాయం వివిధ రకాల పంటలతో పాటు పశు పోషణ కృషి అనుబంధం ఉపాదాలను నిర్వహించడం ద్వారా రైతులు అదనపు ఆదాయం పొందవచ్చు.
మార్కెట్లో డిమాండ్ ఆధారంగా పంటలను సాగు చేయడం
అంతర పంటలను సాగు చేయడం ప్రధాన పొలంతో పాటు అంతర పంటలను సాగు చేయడం ద్వారా రైతు అధికాయాన్ని పొందవచ్చు.
ప్రభుత్వాలు వ్యవసాయ శాస్త్రవేత్తలు రైతు సంఘాలు రైతులకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించి అరువు కోసం పరువు తీయకుండా ఆత్మహత్యలకు పాల్పడకుండా రైతు ఆనందంగా వ్యవసాయం చేయగలిగే పరిస్థితికి తీసుకు రావాల్సిన అవసరం ఎంతైనా ఉంది.
సారవంతమైన స్వచ్ఛమైన భూమిని భావితరాలకు అందించాలంటే సహజ వ్యవసాయ విధానాలను పాటించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.
రైతు చిరునవ్వే దేశ అభివృద్ధికి చిరునామా..!
రైతు బాగుంటేనే దేశం బాగుంటుంది.

**జి. అజయకుమార్**
**వ్యవసాయ మిత్ర, ఫౌండర్ &సీఈఓ**




## రోజుకు 300 మందికి కుక్కకాటు

✍ జయభేరి, హైదరాబాద్, ఫిబ్రవరి 9:

గ్రేటర్ హైద్రాబాద్‌లోనే కాదు.. తెలంగాణ అంతటా గ్రామ సింహాలు గర్జిస్తున్నాయి. వీధికుక్కల దాడుల్లో, గత మూడేళ్లలో తెలంగాణలో 36 మంది మృత్యువాత పడ్డారు. ఇక 3 లక్షలమందికి పైగా కుక్క కాటుకు ఆస్పత్రుల పాలయ్యారు. ఒక్క హైదరాబాద్ మహానగరంలోనే లక్ష మందికి పైగా కుక్కకాటు బాధితులు హాస్పిటల్స్‌కి క్యూ కట్టారు. తెలంగాణ హైకోర్టు సుమోటోగా ఈ కేసు తీసుకోవడంతో ఈ లెక్కలన్నీ అధికారికంగా బయటపడ్డాయి. హైదరాబాద్‌లో ఇంత ప్రమాదకర స్థాయిలో వీధి కుక్కల దాడులు పెరిగిపోవడానికి కారణం ఏంటి? ఇంతకీ అధికారులు ఏం చేస్తున్నారు. ఇక గత మూడేళ్లలో హైదరాబాద్‌లో వీధికుక్కల దాడులు ఏ మేరకు పెరిగాయో చూడండి.తెలంగాణలో కుక్కల బెడద ఆందోళనకర స్థాయికి చేరుకుందని గణాంకాలు చూపిస్తున్నాయి.. రాష్ట్రవ్యాప్తంగా రోజుకు 300 కి పైగా కుక్క కాటు సంఘటనలు నమోదవుతున్నాయని.. వీటిలో గ్రేటర్ హైదరాబాద్‌లోనే 100 కేసులు ఉన్నట్లు నివేదికలు తెలిపాయి.

**హైదరాబాద్‌ని వణికిస్తున్న వీధికుక్కల దాడులు**
2022లో 31,141 కుక్క కాటు కేసులు నమోదు
2023లో 36,849 కేసులు నమోదు
2024లో 42,067కి పెరిగిన సంఖ్య
మొత్తం 1,10,057 కుక్కకాటు కేసులు నమోదు
మూడేళ్లలో 35 శాతం పెరిగిన వీధికుక్కల దాడులు
తెలంగాణలో నమోదైన కేసులు 3,33,935
వీధికుక్కల దాడుల్లో 2022లో 8మంది, 2023లో 15మంది, 2024లో 13మంది ప్రాణాలు కోల్పోయారు
గత ఏడాది మేడ్చల్‌మల్కాజిగిరిలో అత్యధికంగా 14,686 కేసులు నమోదు
ఈ మొత్తం వ్యవహారాన్ని సీరియస్‌గా తీసుకున్న తెలంగాణ హైకోర్టు.. సుమోటోగా కేసును స్వీకరించింది. హైకోర్టు ఆదేశాలతో గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్... వీధి కుక్కల నియంత్రణకు, వాటి సంతతి పెరగకుండా కుటుంబ నియంత్రణకు తీసుకుంటున్న చర్యలపై నివేదికను తయారుచేసి హైకోర్టుకు నివేదించింది. ఆ నివేదికలో వీధి కుక్కలను నియంత్రించడానికి హైదరాబాద్‌లో 5 డాగ్ షెల్టర్స్‌ని ఏర్పాటు చేశామని పేర్కొంది. ఆ షెల్టర్లలో వీధి కుక్కలకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేసి, కొద్ది రోజుల తర్వాత వాటి టెరిటరీలో వదిలేస్తారు. రేబిస్ రాకుండా వాటికి వ్యాక్సిన్లు వేస్తామని ఆ నివేదికలో తెలిపింది.గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని ఆరు జోన్లలో వెటర్నరీ అధికారులు... వీధి కుక్కల దాడులను నియంత్రించడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని చెబుతున్నారు.

# కరెంట్ కోతలు షురూ...



✍ జయభేరి, హైదరాబాద్, ఫిబ్రవరి 9:

తెలంగాణలో విద్యుత్తు కోతలు మళ్లీ మొదలయ్యాయి. ఇవి అనధికారిక కోతలని అంటున్నారు. గతంలో ఎన్నడూ విద్యుత్తు సరఫరాలో అంతరాయం కలిగేది కాదు. కానీ ప్రతి రోజూ విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఏర్పడుతుంది. హైదరాబాద్ నగరంలో విద్యుత్తు వినియోగం ఎక్కువ కావడంతో ఇక్కడ మాత్రమే అమలు చేస్తున్నారని అనుకోవడం భ్రమే. ఎందుకంటే రాష్ట్ర వ్యాప్తంగా అనధికార కోతలు అమలవుతున్నాయి. విద్యుత్తు సరఫరా సక్రమంగా లేకపోవడంతో ప్రజల్లో అసహనం బయలుదేరింది. నాటి బీఆర్ఎస్ ప్రభుత్వమే విద్యుత్తు సరఫరా విషయంలో బాగుందన్న అభిప్రాయం బలపడే అవకాశాలు క్రమంగా మెరుగవుతున్నట్లు కనిపిస్తుంది. స్థానికసంస్థల ఎన్నికల్లో ఈ విద్యుత్తు కోతల ప్రభావం చూపే అవకాశముంది. మెయిన్ టెయిన్స్ పేరిట ఒక్కో ఏరియాలో మూడు నుంచి నాలుగు గంటల పవర్ కట్ లను విద్యుత్తు శాఖ అధికారికంగా అమలు చేస్తుంది. అదేమంటే చెట్లు నరికివేత, ట్రాన్స్ ఫార్మర్ల మరమ్మతుల పేరు చెప్పి ఒకే ప్రాంతంలో ఒకే నెలలో రెండు మూడు సార్లు విద్యుత్తు కోతలను అమలు చేస్తుండటంతో ఇది మెయిన్ టెయిన్స్ కాదని, కోతల్లో భాగమేనని ప్రజలు ఎక్కువ మంది అభిప్రాయపడుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యుత్తు సరఫరాలో కొంత అంతరాయం ఏర్పడుతుందన్న మాట వాస్తవం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనేక సార్లు విద్యుత్ శాఖ అధికారులను హెచ్చరించినా ప్రయోజనం లేకపోయింది. ఇక రానున్న కాలంలో మరింతగా అనధికార కోతల వేళలు పెరుగుతాయంటున్నారు. అయితే పాలకులు నిరంతరాయం విద్యుత్తు సరఫరా చేస్తున్నామన్న ప్రకటనలు ఆచరణలో కనిపించడం లేదు. గరిష్ట ఉష్ణోగ్రతలు నిన్న ఒక్కరోజులోనే 15, 752 మోగావాట్ల విద్యుతు డిమాండ్ తెలంగాణలో ఏర్పడటంతో అధికారులు కిందా మీదా పడ్డారు. ఫిబ్రవరి నెలలోనే ఎండల తీవ్రత అధికంగా ఉండటంతో గరిష్ట స్థాయిలో అంటే 36 డిగ్రీల వరకూ ఉష్ణోగ్రతలు నమోదు కావడంతో రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్ వేసవిని తలపిస్తోంది. జనవరి చివరిలోనే మార్చి, ఏప్రిల్ నెలల్లో మాదిరిగా అధిక డిమాండ్ నమోదైంది. ఇప్పుడు ఫిబ్రవరిలో ఉష్ణోగ్రతలు పెరగడం, యాసంగి పంటల సాగు పుంజుకోవడంతో విద్యుత్ డిమాండ్ భారీగా పెరుగుతున్నది.
గతేడాది మార్చిలో గరిష్ట విద్యుత్ డిమాండ్ 15 వేల మెగావాట్లు దాటగా.. ఈసారి జనవరి 31 నాటికే 15,205 మెగావాట్ల డిమాండ్ నమోదైంది. నిరుడు జనవరిలో విద్యుత్ పీక్ డిమాండ్ 13,810 మెగావాట్లు కాగా, ఈ ఏడాది జనవరిలో అంతకంటే 10% ఎక్కువైంది.
ఇప్పటివరకు సదరన్ డిస్కం పరిధిలో అత్యధికంగా పీక్ డిమాండ్ 8,679 మెగావాట్లు కాగా.. ఈసారి 9,589 మెగావాట్లకు చేరింది. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో పీక్ డిమాండ్ 3,018 మెగావాట్లు కాగా.. ఈయేడు 3,334 మెగావాట్లుగా నమోదైంది. ఇక వేసవి వచ్చేసరికి ఈసారి రాష్ట్ర వ్యాప్తంగా పీక్ డిమాండ్ 17 వేల మెగావాట్లకు చేరవచ్చని విద్యుత్ శాఖ అధికారులు అంచనా వేశారు. సదరన్ డిస్కంలో 10 వేల మెగావాట్లు, గ్రేటర్ పరిధిలో 5 వేల మెగావాట్లకు డిమాండ్ చేరే అవకాశాలు కన్పిస్తున్నాయి. కరెంట్ డిమాండ్ ఎంత పెరిగినా సరఫరా చేసేందుకు విద్యుత్ సంస్థలు సిద్ధంగా ఉండాలని సర్కారు ఆదేశించింది. ప్రస్తుతం రాష్ట్రంలో రోజువారీగా 270 మిలియన్ యూనిట్ల (ఎంయూ)కు పైగా విద్యుత్ వినియోగం జరుగుతోంది. గురువారం 273 ఎంయూలు, శుక్రవారం 277 ఎంయూలు, శనివారం 276 ఎంయూలు.. ఇలా రోజూ కరెంటు వాడకం పెరుగుతున్నది. ఇందులో 90 ఎంయూలకుపైగా జెకో ఉత్పత్తి చేస్తుండగా, సింగరేణి 26 ఎంయూలు, సెంట్రల్ జనరేటింగ్ స్టేషన్ల నుంచి 129 ఎంయూలు, నేషనల్ పవర్ ఎక్స్ఛేంజీ నుంచి 42 ఎంయూలు.. ఇలా రోజువారిగా 287 ఎంయూల వరకు సేకరిస్తున్నారు. ఈ కరెంటుతో నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేస్తున్నారు.
ఈ నెలలో యావరేజ్ గా రోజూ 300 ఎంయూలకు పైగా విద్యుత్ వినియోగం జరిగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. మార్చి నాటికి అది 320 నుంచి 330 ఎంయూలకు చేరవచ్చని చెప్తున్నారు. ఈయేడు యాసంగి సాగు జోరందుకుంది. వానాకాలంలో లేటుగా వర్షాలు కురవడంతో చెరువులు, కుంటలు నిండుకుండల్లా ఉన్నాయి. భూగర్భ జలాలతో బోర్లు రీచార్జ్ అయి నీళ్లు పుష్కలంగా ఉన్నాయి. దీంతో విద్యుత్ వినియోగం పెరుగుతున్నది. రాష్ట్ర ప్రభుత్వం వరికి రూ.500 బోనస్ ఇస్తుండటంతో రైతులు అత్యధికంగా వరి సాగుకు మొగ్గు చూపుతున్నారు. నీళ్లు తక్కువగా ఉన్నవాళ్లు మొక్కజొన్న సాగు చేస్తున్నారు. ఇప్పటికే యాసంగి సీజన్లో పంటల సాగు 60 లక్షల ఎకరాలకు చేరువకాగా, అది 70 లక్షల ఎకరాలు దాటే అవకాశం ఉంది.

### జిల్లాలకు నోడల్ ఆఫీసర్లు

మార్చి, ఏప్రిల్ నాటికి రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్ రికార్డ్ స్థాయిలో 17 వేల మెగావాట్లు దాటుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. వేసవిలో ఏర్పడే డిమాండ్ కు తగ్గట్టుగా విద్యుత్ వ్యవస్థను ఆధునీకరిస్తున్నారు. అవసరమైన చోట్ల డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్ ఫార్మర్లు ఏర్పాటు చేసి, లైన్లను ఆధునీకరిస్తున్నారు. ప్రతి జిల్లాకు నోడల్ ఆఫీసర్లుగా సీనియర్ ఇంజనీర్లను నియమించారు. ఎలాంటి ఇబ్బంది వచ్చినా స్పందించేలా విద్యుత్ కంట్రోల్ రూమ్ 1912ను పటిష్టం చేశారు. ఇక ఫ్యాన్లు, ఏసీల వాడకం తప్పని సరి అయింది. ఉదయం వేళ చలిగాలుల తీవ్రత కూడా ఎక్కువగా ఉండటంతో గీజర్ల వాడకం పెరిగిపోయింది. దీంతో ఒక్కసారిగా విద్యుత్తు డిమాండ్ పెరిగిపోయింది. దీంతో విద్యుత్తు శాఖ అధికారులు అనధికారిక కోతలను అమలు చేస్తున్నారని ప్రజలు భావిస్తున్నారు. మళ్లీ ఇన్వెర్టర్ల కాలం వచ్చేసిందంటూ నెట్టింట కామెంట్స్ వినపడుతున్నాయి. విద్యుత్తు సరఫరా సక్రమంగా లేకపోతే మాత్రం రేవంత్ సర్కార్ కు బ్యాడ్ నేమ్ మాత్రం వచ్చి ఎన్ని పథకాలు అమలు చేసినా తుడిచిపెట్టుకుపోతుందన్న వ్యాఖ్యలు సొంత పార్టీ నుంచే వినిపిస్తున్నాయి. మరి రేవంత్ రెడ్డి ఇప్పటికైనా విద్యుత్తు విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకుని వేసవిలో విద్యుత్తు సరఫరాలో అంతరాయం లేకుండా అధికారులను ఆదేశించాలని ప్రజలు కోరుతున్నారు.



## లాల్ గడి మలక్ పేట్ గ్రామంలో ఘనంగా బోనాలు

- నల్ల పోచమ్మకు బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్న గ్రామస్తులు

✍ జయభేరి, ఫిబ్రవరి 10:

లాల్ గడి మలక్ పేట గ్రామంలో బోనాల ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ కాలనీలో గల నల్ల పోచమ్మ ఆలయంలో ఈ వేడుకలు జరుపుకున్నారు. మహిళలు బోనాలను ఎత్తుకొని ఆలయానికి ఊరేగింపుగా విచ్చేసి అమ్మవారికి బోనం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఇక పోతారాజుల విన్యాసాలు, శివసత్తుల పూనకాలతో ఈ ప్రాంతమంతా అమ్మవారి నామస్మరణతో పులకించిపోయింది. అమ్మవారి అనుగ్రహంతో అందరూ సుఖ సంతోషాలతో గడపాలని పలువురు కోరుకున్నారు.




## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

- ఒకచోట కలుసుకొని సందడి చేసిన పూర్వ విద్యార్థులు
- ఆనాటి గురువులకు చిరు సత్కారం చేసిన విద్యార్థులు



✍ జయభేరి, ఫిబ్రవరి 9 :

చిన్ననాడు ఆడుకున్న ఆటలు, ఆనాటి మధుర జ్ఞాపకాలు, నెమరువేసుకుంటూ పూర్వ విద్యార్థులంతా ఒకచోట సందడి చేశారు. 19992000 విద్యా సంవత్సరంలో శామీర్ పేట ఉన్నత పాఠశాలలో చదువుకున్న 10 వ తరగతి విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం జరుపుకున్నారు. దీనికి లియోనియో రిసార్ట్ వేదిక అయింది. ఈ సమ్మేళనానికి పూర్వ విద్యార్థులు, మరియు ఆనాడు విద్యాబుద్ధులు నేర్పిన గురువులు హాజరయ్యారు. ముందుగా ఉపాధ్యాయులు కృష్ణారెడ్డి, వినయ్, రవి, అనురాధ, పుష్పలత, పద్మ, శ్రీరాములు, కృష్ణ లకు పూర్వ విద్యార్థులు అంతా కలిసి సన్మానం చేసి తమ గురు భక్తిని చాటుకున్నారు. అనంతరం ఆనాటి జ్ఞాపకాలు నెమరువేసుకుంటూ ఉల్లాసంగా గడిపారు. ఏది ఏమైనా 25 సంవత్సరాల తర్వాత అందరూ ఒకచోట కలుసుకోవడం ఎంతో సంతోషంగా ఉందని పలువురు ఆనందం వ్యక్తం చేశారు. ప్రతి సంవత్సరం ఏదో ఒక సందర్భంలో కలుసుకోవాలని వారంతా నిర్ణయించుకున్నారు.

## ఘనంగా బోనాల పండుగా

- పోచమ్మ,ముత్యాలమ్మ బోనాలు సమర్పించారు



✍ జయభేరి, రాయపోల్, ఫిబ్రవరి 09 :

సిద్దిపేట జిల్లా రాయపోల్ మండలం రామారం గ్రామంలోని ఆరాధ్యదైవమైన శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ప్రధమ వార్షికోత్సవం సందర్భంగా ఆదివారం గౌడ సంఘం ఆధ్వర్యంలో గ్రామంలో ఉన్న పోచమ్మ, ముత్యాలమ్మకు ప్రతి గౌడ కులస్తులు ఇంటి నుంచి బోనాలు తీస్తూ,పోతరాజుల విన్యాసలతో , శివసత్తుల జోష్యం విశేషంగా ఆకట్టుకోగా, పెద్ద సంఖ్యలో బోనాలు సమర్పించారు.అనంతరం ఓడి బియ్యం సమర్పించారు.దేవత పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో గౌడ్ సంఘం కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## సింగిరెడ్డి పద్మారెడ్డిని ఘనంగా సన్మానించిన ఐఐసిటి కాలనీ వాసులు

- 5వ డివిజన్ ను ఆదర్శవంతంగా అభివృద్ధి చేసినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు



✍ జయభేరి, మేడిపల్లి :

బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ 5వ డివిజన్ కార్పొరేటర్ గా సింగిరెడ్డి పద్మారెడ్డి 5 సంవత్సరాల పదవి కాలాన్ని విజయవంతంగా పూర్తి చేసిన సందర్భంగా ఐఐసిటి కాలనీ అధ్యక్షులు నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో సింగిరెడ్డి పద్మారెడ్డిని ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా సంక్షేమం కోసం, డివిజన్ అభివృద్ధి లక్ష్యంగా నిరంతరం కృషి చేసి 5వ డివిజన్ ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ.. భవిష్యత్తులో రాజకీయంగా మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించి ప్రజలకు మరింత సేవలు చేయాలని పలువురు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఐఐసిటి కాలనీ చీఫ్ అడ్వైజర్ బుచ్చిరెడ్డి, సెక్రెటరీ రుద్ర దాసు, మూర్తి, రాజు, కమిటీ సభ్యులు కాలనీ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.


జయభేరి సినిమా
05
10-02-2025
సోమవారం
jayabheridaily.com



# 7 సినిమాలతో రూ.5300 కోట్లు వసూలు చేసిన ఏకైక హీరో..

టాలీవుడ్ హీరో.. కానీ పాన్ ఇండియా బాక్సాఫీస్ కింగ్ అతడు. ఈ హీరో నటించిన ప్రతి సినిమా మొదటి రోజే రూ.100 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టి సరికొత్త రికార్డులు క్రియేట్ చేశాయి. సెలబ్రెటీ ఫ్యామిలీ నుంచి నటుడిగా అడుగు పెట్టి ఇప్పుడు తనకంటూ స్పెషల్ ఇమేజ్ క్రియేట్ చేసుకున్నాడు. ఇప్పటివరకు కేవలం 7 సినిమాలతోనే రూ.5300 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టి ఇండియన్ ఫిల్మ్ హిస్టరీలోనే సరికొత్త రికార్డ్ క్రియేట్ చేశారు. కొన్నాళ్లుగా అతడు నటించిన ప్రతి సినిమా రూ.1000 కోట్లకు పైగా కలెక్షన్స్ రాబట్టాయి. గత తొమ్మిదేళ్లల్లో కేవలం 7 సినిమాల్లోనే నటించాడు. కానీ అతని సినిమాలు బాక్సాఫీస్ వద్ద రూ.5300 కోట్లు వసూలు చేశాయి. అతడు మరెవరో కాదు.. యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్. దివంగత హీరో కృష్ణం రాజు నటవారసుడిగా ఈశ్వర్ సినిమాతో తెలుగు తెరకు పరిచయమయ్యాడు ప్రభాస్. ఆ తర్వాత వర్షం సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్నాడు. ఈ సినిమాతో అతడి రేంజ్ ఒక్కసారిగా మారిపోయింది. ప్రభాస్ ఒక నిర్దిష్ట వయస్సు వచ్చే వరకు సినిమాల్లో నటించాలనుకోవడం లేదు. ప్రభాస్ హీరో అవుతాడని తాను ఎప్పుడూ అనుకోలేదని కృష్ణంరాజు స్వయంగా అన్నారు. ప్రభాస్ తన కుటుంబ కార్యక్రమంలో అద్భుతంగా డ్యాన్స్ చేసిన తర్వాత తన పెద్దనాన్నను నేరుగా నేను డ్యాన్స్ చేస్తానా.. ? హీరో అవుతానా ? అని అడిగారట. ఆ తర్వాత తాను సినిమాల్లోకి రావాలనుకున్నట్లు కృష్ణంరాజుతో చెప్పారట ప్రభాస్. దీంతో వెంటనే కృష్ణంరాజు ప్రభాస్‌ను సత్యానంద్ నటనా పాఠశాలలో చేర్పించాడు. అక్కడ నటనా శిక్షణ పొందిన తర్వాత, ప్రభాస్ ఈశ్వర్ చిత్రంతో హీరోగా మారాడు. 2015లో రాజమౌళి తెరకెక్కించిన బాహుబలి సినిమాతో పాన్ ఇండియా హీరోగా మారాడు ప్రభాస్. ప్రస్తుతం వరుస సినిమాలతో ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్నాడు. ప్రభాస్ మొత్తం 7 సినిమాల్లో నటించాడు. ఈ చిత్రాలన్నీ దాదాపు రూ.5300 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టాయి. భారతీయ సినిమాల్లో ఈ ఘనత సాధించిన ఏకైక హీరో ప్రభాస్. ప్రస్తుతం రాజాసాబ్ చిత్రంలో నటిస్తున్నారు.

# మరో ఇండస్ట్రీకి రాజమౌళి..?



తెలుగు సినిమా రేంజ్‌ని ఇంటర్నేషనల్ డయాస్ మీద సగర్వంగా నిలబెట్టిన రాజమౌళి ఇక సినిమాలు చేయరా? తెలుగు సినిమాలు అసలే చేయరా? ఇప్పుడిదో థౌజండ్ డాలర్స్ క్వశ్చన్. ఎందుకు చేయరు.. అంత పెద్ద డెసిషన్ ఎందుకు తీసుకుంటున్నారు? అని కంగారు పడుతున్నారు మూవీ లవర్స్.

సినిమాలో హీరో ఎవరైనా, కంటెంట్ ఏదైనా.. బాక్సాఫీస్‌ని బద్ధలు కొట్టే సక్సెస్‌ని ప్రేక్షకులకు అందించడం మాత్రమే తన లక్ష్యంగా ముందుకు సాగే కెప్టెన్ రాజమౌళి. ఇంతింతై వటుడింతై అన్నట్టు... ఆయన సినిమా సినిమాకీ ఎదిగారు. ఆయనతో పాటు, తెలుగు సినిమా మార్కెట్ రేంజ్‌ని కూడా పెంచారు. బాహుబలితో సౌత్ సినిమాలకు నార్త్ గేట్లు పర్మనెంట్‌గా ఓపెన్ అయ్యాయి. ఒకింత తెలుగు సినిమాలను చూసి ఉత్తరాది వారు అలర్ట్ అయ్యే సిట్యువేషన్ క్రియేటైంది. మనం కూడా రాజమౌళిలాగా ముందడుగేద్దాం అని నీల్, అట్లీ లాంటి డైరక్టర్లు డేర్ చేశారు. ట్రిపుల్ ఆర్‌తో ఇంటర్నేషనల్ డయాస్ మీద తెలుగు సినిమాకు గౌరవం తెచ్చిపెట్టారు రాజమౌళి. అప్పటి నుంచి ఆయనతో కొలాబరేట్ కావడానికి ఉవ్విళ్లూరుతున్నారు ఇంటర్నేషనల్ సెలబ్రిటీస్. వాళ్లందరితో ట్రావెల్ చేయాలనే కోరిక జక్కన్నకు మాత్రం ఉండదా ఏంటీ? అందుకే మహేష్ సినిమాతో రీజినల్ హీరోల కాంబోకి ఫుల్‌స్టాప్ పెడతారనే మాట వినిపిస్తోంది. ఎస్ఎస్ఎంబీ29 కోసం ఓ ఓటీటీ సంస్థతో భారీ డీల్ కుదుర్చుకున్నారట జక్కన్న. అందుకే సినిమా ప్రోగ్రెస్‌కి సంబంధించి చిన్న పిక్ కూడా లీక్ చేయడం లేదట. దాదాపు 72 దేశాల్లో ఈ సినిమాను రిలీజ్ చేయడానికి రెడీ అవుతోంది సదరు ఓటీటీ. అంత రిలీజ్ చూశాక... ఆ రేంజ్ అప్లాజ్ అందుకున్నాక జక్కన్న రీజినల్ హీరోలతో సినిమా చేస్తారనే ఆశల్లేవంటున్నారు క్రిటిక్స్. ఆఫ్టర్ ఎస్ఎస్ఎంబీ29.. జక్కన్న కొలాబరేషన్ మొత్తం హాలీవుడ్‌తోనే అన్నది జోరుగా సాగుతున్న ప్రచారం.



# ఎన్టీఆర్ సినిమాలో బాలీవుడ్ బ్యూటీ స్పెషల్ సాంగ్..

యంగ్ టైగర్ ఎన్టీఆర్ ప్రస్తుతం వార్ 2 చిత్రంలో నటిస్తున్న సంగతి తెలిసిందే. దేవర బ్లాక్ బస్టర్ హిట్ తర్వాత వెంటనే వార్ 2 చిత్రీకరణలో జాయిన్ అయ్యాడు తారక్. కొన్ని నెలలుగా ఈ మూవీ షూటింగ్ వేగంగా జరుగుతుంది. బీటౌన్ డైరెక్టర్ అయాన్ ముఖర్జీ తెరకెక్కిస్తోన్న ఈ సినిమాలో స్టార్ హీరో హృతిక్ రోషన్, ఎన్టీఆర్ ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. మాస్ యాక్షన్ డ్రామాగా రాబోతున్న ఈ ప్రాజెక్ట్ పై ఇప్పటికే భారీ హైప్ నెలకొంది. ఇందులో తారక్ రా ఏజెంట్ పాత్రలో కనిపించనున్నారని.. అలాగే హృతిక్, ఎన్టీఆర్ మధ్య ఫైట్ సీన్స్ అదిరిపోనున్నాయని టాక్. అలాగే వీరిద్దరి కాంబోలో ఓ సాంగ్ సైతం ఉంటుందని సమాచారం. ఇదంతా పక్కన పెడితే.. వార్ 2 చిత్రంలో ఓ స్పెషల్ సాంగ్స్ కూడా ఉంటుందని టాక్. అవును... వార్ 2 చిత్రంలో ఓ స్పెషల్ సాంగ్ ఉంటుందని టాక్ నడుస్తుంది. తాజా సమాచారం ప్రకారం ఈ సినిమాలో బాలీవుడ్ బ్యూటీ శ్రద్ధా కపూర్ స్పెషల్ సాంగ్ చేయనుందని తెలుస్తోంది. స్పై యాక్షన్ థ్రిల్లర్ డ్రామాగా వస్తున్న ఈ సినిమాలో కియారా అద్వానీ కథానాయికగా నటిస్తుండగా.. ఇప్పుడు శ్రద్ధా కపూర్ స్పెషల్ సాంగ్ చేయనుందని..హృతిక్, ఎన్టీఆర్, శ్రద్ధా కాంబోలో ఈ సాంగ్ ఉండనుందని టాక్. శ్రద్ధా మంచి డ్యాన్సర్. ఇప్పటివరకు హిందీలో ఎన్నో సూపర్ హిట్ చిత్రాల్లో నటించింది. చివరగా స్త్రీ 2 సినిమాతో భారీ విజయాన్ని అందుకున్న ఈ అమ్మడు ఇప్పుడు స్పెషల్ సాంగ్ చేసేందుకు రెడీ కావడంతో ఫ్యాన్స్ ఆశ్చర్యపోతున్నారు. నిజానికి శ్రద్ధా కపూర్ పుష్ప 2లోనూ స్పెషల్ సాంగ్ చేయాల్సి ఉంది. కానీ రెమ్యునరేషన్ విషయంలో డీల్ సెట్ కాకపోవడంతో ఆ సాంగ్ చేయలేదట. దీంతో చివరకు శ్రీలీల స్పెషల్ సాంగ్ చేసింది. ఇప్పుడు మరోసారి వార్ 2 లో శ్రద్ధా కపూర్ స్పెషల్ సాంగ్ చేయనుందనే టాక్ తెరపైకి వచ్చింది.

# హీరోయిన్ ఛాన్స్ పేరుతో..

ఒక మాజీ ముఖ్యమంత్రి కుమార్తెను ఇద్దరు నిర్మాతలు తమ సినిమాలో హీరోయిన్‌గా నటిస్తానని చెప్పి దారుణంగా మోసం చేశారు. ఆమె నుంచి ఏకంగా రూ. 4 కోట్ల రూపాయలు తీసుకుని ఉడాయించారు. ఉత్తరాఖండ్ మాజీ ముఖ్యమంత్రి రమేష్ పోఖ్రియాల్ కుమార్తె, నటి ఆరుషి నిశాంక్ తనను ఇద్దరు నిర్మాతలు మోసం చేశారని వాపోయింది. ముంబైకు చెందిన నిర్మాతలు మానసి వరుణ్ బాగ్లా, వరుణ్ ప్రమోద్ కుమార్ బాగ్లా తన దగ్గర నుంచి రూ. 4 కోట్లు తీసుకుని మోసం చేశారంటూ ఆవేదన వ్యక్తం చేసింది. దీంతో సదరు నటి డెహ్రాడూన్‌లోని కొత్వాలి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. నిర్మాతలపై రూ. 4 కోట్ల ఛీటింగ్ తో పాటు మానసిక హింస, బెదిరింపులకు పాల్పడటం వంటి అభియోగాలపై కేసులు నమోదు చేశారు పోలీసులు. సినీ నిర్మాణం తో యాక్టింగ్ రంగలో అనుభవమున్న ఆరుషి నిశాంక్ ప్రకారం , ఇద్దరు నిర్మాతలు ఆమెను మోసం చేశారని ఆరోపించారు. ఆరుషి ఇంటికి ఇద్దరు నిర్మాతలు వచ్చారు. తాను ఎకా ఫిల్మ్స్ ప్రొడక్షన్ లిమిటెడ్ డైరెక్టర్ అని చెప్పుకుంటూ, 'ఆంఖో కి గుస్తాఖియాన్' చిత్రాన్ని నిర్మిస్తున్నట్లు చెప్పారు. ఈ చిత్రంలో షానయ కపూర్, నటుడు విక్రాంత్ మాస్సే ప్రధాన పాత్రల్లో నటించారు. అయితే ఈ చిత్రానికి మరో ప్రధాన నటి అవసరమని సదరు నిర్మాతలు ఆరుషి దగ్గరకు వచ్చారట. ఈ సినిమాలో తాను రూ. 5 కోట్లు పెట్టుబడి పెడితే, ఆ పాత్ర తనకు దక్కడమే కాకుండా, సినిమా మొత్తం లాభాలలో 20% కూడా వస్తుందని నిర్మాతలు తనకు చెప్పారట. అంతేకాదు ఆరుషికి పాత్ర నచ్చకపోతే లేదా సంతృప్తి చెందకపోతే, ఆమె చెల్లించిన మొత్తం మొత్తాన్ని 15% వడ్డీతో తిరిగి ఇస్తామని ఇద్దర నిర్మాతలు హామీ ఇచ్చారట. అయితే ఆమెకు స్క్రిప్ట్ కూడా చెప్పలేదు. ఇక ఆరుషి తన డబ్బు తిరిగి అడిగినప్పుడు, ఈ సినిమా షూటింగ్ భారతదేశంలో పూర్తయిందని, ఇప్పుడు షూటింగ్ యూరప్‌లో జరుగుతుందని ఆమెకు చెప్పారట.





# ఓటీటీలోకి రానున్న సుమంత్ సినిమా..

అక్కినేని ఫ్యామిలీ నుంచి వచ్చిన హీరోలలో సుమంత్ ఒకరు. కెరీర్ మొదట్లో అందమైన ప్రేమకథలతో హీరోగా తనకంటూ మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు. 1999లో ప్రేమకథ సినిమాతో హీరోగా అరంగేట్రం చేసిన సుమంత్.. ఆ తర్వాత వరుస హిట్స్ ఖాతాలో వేసుకున్నాడు. అతి తక్కువ సమయంలోనే తనదైన నటనతో తెలుగు అడియన్స్ మనసులలో స్థానం సంపాదించుకున్నాడు. ప్రేమకథ, యువకుడు, పెళ్లి సంబంధం, రామా చిలకమ్మ, చిన్నోడు, స్నేహమంటే ఇదేరా వంటి చిత్రాల్లో నటించి మెప్పించాడు. అయితే కొన్నాళ్లుగా ఈ హీరో నటించిన చిత్రాలు డిజాస్టర్స్ కావడంతో నెమ్మదిగా అవకాశాలు తగ్గిపోయాయి. చాలా కాలం తర్వాత సినిమాల్లోకి తిరిగి యాక్టివ్ అయ్యాడు సుమంత్. హీరోగానే కాకుండా సహాయ నటుడిగా మారి ప్రేక్షకులను అలరించారు. ఇప్పుడు ఆయన ప్రధాన పాత్రలో నటిస్తున్న సినిమా అనగనగా. ఈ సినిమా నేరుగా ఓటీటీలో రిలీజ్ కానుంది.

సన్నీ కుమార్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమా స్కూల్ నేపథ్యంలో సాగనున్నట్లు తెలుస్తోంది. నిన్న సుమంత్ బర్త్ డే సందర్భంగా ఈ సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్ రిలీజ్ చేసింది చిత్రయూనిట్. ఇందులో వ్యాస్ అనే స్కూల్ టీచర్ పాత్రలో నటిస్తున్నారు సుమంత్. తాజాగా విడుదలైన ఫస్ట్ లుక్ పోస్టర్ లో సైకిల్ పై భార్య, కొడుకుతో కలిసి వెళ్తూ కనిపించాడు సుమంత్. ఈ సినిమా ప్రముఖ ఓటీటీ ప్లాట్ ఫామ్ ఈటీవీ విన్ లో నేరుగా స్ట్రీమింగ్ కానుంది. "చిన్నప్పుడు మనం చాలా కథలు వినేవాళ్లం కదా.. ? అవే కథలు మళ్లీ నెమరు వేయడానికి వస్తున్న మన వ్యాస్ సార్ కు జన్మదిన శుభాకాంక్షలు" అంటూ ఫస్ట్ లుక్ పోస్టర్ షేర్ చేసింది ఈటీవీ విన్. అయితే రిలీజ్ డేట్ మాత్రం ప్రకటించలేదు. ఇందులో కాజల్ రాణి కథానాయికగా నటిస్తుంది. ఈ మూవీతోనే తెలుగు తెరకు పరిచయం కానుంది కాజల్.

Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com